


www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 14 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 54 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నగరంలో పలు చోట్ల వర్షం..



# ఆపరేషన్ సిందూర్..

# పాక్‌కు లక్ష్మణ రేఖ

-'భారత్ మాతాకీ జై'.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించింది
-వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా -త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి
-అణు బెదిరింపులనూ అపహాస్యం చేశాయి -మరోసారి పాక్ దాడికి యత్నిస్తే వినాశనమే!
-భారత ఎస్-400 రక్షణ వ్యవస్థను ధ్వంసం చేశామన్న పాక్ దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ..
అదంపూర్ వైమానిక స్థావరంలో ఎస్-400 ముందు ప్రసంగించిన ప్రధాని మోదీ



అదంపూర్, మే 13: భారత్ మాతా కీ జై.. అనే నినాదం శత్రువుల చెవుల్లోనూ మార్మోగిందని, వారి వెన్నులో వణుకు పుట్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన 'లక్ష్మణ రేఖ'ను గీశామన్నారు. "భారతదేశం తన భద్రతా దళాలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది. మన దేశం కోసం వారు చేస్తున్న త్యాగాలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. మంగళవారం మోదీ పంజాబ్‌లోని



## సిబిల్ స్కోర్‌తో

# సంబంధం లేదు

యువ వికాసం ఎంపికలకు అది వర్తించదు: భట్టి



ఇల్లెందు, మే 13 : రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు వరంగా రూపొందించిన




# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

## ఇప్పటికే 43 లక్షల టన్నుల ధాన్యం సేకరణ: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, మే 13 : రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 43 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్ (2024-25)లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగిందని వివరించారు. ? ఈ మేరకు మంత్రి మంగళవారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2024-25 రబీ సీజన్‌లో మే 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ చరిత్రాత్మక రికార్డును సృష్టించిందని తెలిపారు. వానాకాలం సీజన్‌లో 153.5లక్షల టన్నులు, ప్రస్తుత యాసంగిలో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని తెలిపారు. ఇది తెలంగాణ చరిత్రలోనే కాకుండా, దేశంలో అరుదైన విజయంగా నిలిచిందని అన్నారు.



# ప్రతి జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ: దుద్దిళ్ల

హైదరాబాద్,: 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' మార్గ నిర్దేశంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' నిర్మాణ పనుల పురోగతిని ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి... పనులు సకాలంలో పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఏర్పడిన అంతరాన్ని తగ్గించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో



# కల్తీ మద్యం తాగి 17 మంది మృతి

పంజాబ్‌లో ఘటన.. మృతుల్లో అత్యధికులు కూలీలు
ఇవి మరణాలు కావు... హత్యలు, బాధ్యులను వదిలిపెట్టం
కఠినంగా శిక్షిస్తాం: పంజాబ్ సీఎం భగవంత్ మాన్

చండీగఢ్, మే 14: పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో కల్తీ మద్యం తాగి మంగళవారం 17మంది చనిపోయారు. ఆరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చనిపోయినవారిలో ఎక్కువ మంది రోజువారీ కూలీలు ఉన్నారు. జిల్లాలోని భంగాళీ, పాతల్‌పురి, మరారీకలాన్, థేరేవాల్ గ్రామాల్లో సోమవారం



# సీబీఎస్ఈ ఫలితాల్లో బాలికలదేపై చేయి

న్యూఢిల్లీ, మే 13: సీబీఎసఈ పదో తరగతి ఫలితాల్లో 93 శాతం, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. 12వ తరగతి పరీక్షల్లో బాలికలు 91.64 శాతం మంది, బాలురు 85.70 శాతం మంది పాస్ అయ్యారు. దేశవ్యాప్తంగా విజయవాడ రీజియన్‌లో అత్యధికంగా 99.60 శాతం మంది ఉత్తీర్ణులు కాగా, తిరువనంతపురం రెండో స్థానంలో నిలిస్తే, ప్రయాగ్‌గాజ్ రీజియన్ పరిధిలో అతి తక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 99.9 శాతం పాసైతే, ప్రైవేటు, ఇండిపెండెంట్ స్కూళ్లలో 87.94 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 16,92,794 మంది 12వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు డివిజన్లు ఇవ్వడం లేదన్న సీబీఎసఈ పరీక్షల నియంత్రణాధికారి సాన్యం భరద్వాజ.. అత్యధిక మార్కులు సాధించిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు జారీ చేస్తామన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ.. కేవలం ఒక్క పరీక్ష మాత్రమే వారి శక్తి, సామర్థ్యాలను నిర్వచించలేదని 'ఎక్స్'లో పేర్కొన్నారు.



# ఆపరేషన్ సిందూర్.. పాక్‌కు లక్ష్మణ రేఖ

అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఇది భారత్‌లోని రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఆపరేషన్ సిందూర్, భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ బలగాలు లక్ష్యంగా చేసుకోవాలని యత్నించిన వాటిలో అదంపూర్ వైమానిక స్థావరం కూడా ఉండడం గమనార్హం. అంతేకాదు.. తాము ఈ స్థావరాన్ని ధ్వంసం చేశామని, ఎస్400 రక్షణ వ్యవస్థను కూడా నాశనం చేశామని పాక్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలోని అదంపూర్ వైమానిక స్థావరానికి ప్రధాని మోదీ వెళ్లి, భద్రతా బలగాలతో మాట్లాడడం విశేషం. 'భారత్ మాతా కీ జై' అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన బలగాలు చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే. అణు బెదిరింపులను కూడా అపహాస్యం చేశాయి. భారతదేశ శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతా కీ జై నినాదం చేశాం.

ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ గడ్డపై నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం, విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మీరు చరిత్ర సృష్టించారు. నేను మీ ఆశీస్సుల కోసం వచ్చా"అని మోదీ ఉద్వేగంగా చెప్పారు.

భారత్‌పై కుట్రలు చేస్తే.. విధ్వంసమే

"మన త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్‌పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మానవ వనరుల శక్తి, యంత్రాలు, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. మనం ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుంటే.. పాక్ వాటిని కాపాడేందుకు పౌర విమానాలను పణంగా పెట్టింది. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేసింది. అలాంటి పరిస్థితుల్లో దాడులు ఎంత కష్టమో నాకు తెలుసు. కానీ, మీరు అత్యంత కచ్చితంగా, పౌర విమానాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. కేవలం ఉగ్ర శిబిరాలపైనే అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశారు. మీరు చేసిన అద్భుతాన్ని చూసి నేను గర్వపడుతున్నా. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది. కానీ, దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుంది. మరోసారి దాడికి ప్రయత్నిస్తే వినాశనమే" అని మోదీ హెచ్చరించారు.

పాక్ తప్పుడు ప్రచారానికి చెక్

"ఈ ఉదయం నేను అదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశా" అని ప్రధాని 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. వారితో దిగిన చిత్రాలను, వీడియోలను షేర్ చేశారు. అక్కడ గంటన్నరకు పైగా గడిపారు. ఆ సమయంలో మోదీ త్రిశూల్ లోగోతో కూడిన పశ్చిమ ఎయిర్ కమాండ్ టోపీని ధరించారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్–400 రక్షణ వ్యవస్థ కనిపించింది. దీంతో, అదంపూర్‌లోని ఎస్–400 స్థావరాన్ని ధ్వంసం చేశామన్న పాక్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టినట్లైంది. ఎస్–400 రక్షణ వ్యవస్థ ముందు నిల్చొని ప్రసంగించడం ద్వారా పాక్ చెప్పేవన్నీ అబద్ధాలేనని మోదీ ప్రపంచానికి తెలిసేలా చేశారు.

భారత్‌కు ప్రతిష్ఠాత్మక స్థావరం!

అందపూర్ వైమానిక స్థావరం.. పంజాబ్‌లోని జలంధర్, హోషియార్‌పూర్ మధ్య ఉంది. ఇది పాకిస్థాన్ సరిహద్దుకు 100 కిలోమీటర్లలోపే ఉంటుంది. భారత వాయుసేన (ఐఏఎఫ)కు ఇది రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఇక్కడ 'బ్లాక్ ఆర్చర్స్'గా పేర్కొనే ఐఏఎఫ్ 47వ స్క్వాడ్రన్ ఉంటుంది. దీంతో పాటు 'తొలి సూపర్‌సోనిక్స్'గా పేర్కొనే 28వ స్క్వాడ్రన్ కూడా ఉంటుంది. ఈ స్క్వాడ్రన్‌లో సుఖోయ్–30ఎంకేఐ విమానాలు ఉంటాయి. 75 ఏళ్ల కిందట ఏర్పాటైన ఈ ఎయిర్‌బేస్ భారత్‌కు అత్యంత కీలకం, వ్యూహాత్మకం కూడా. ఈ స్థావరంపై పాక్ ఎప్పుడూ కన్నేసి ఉంచుతుంది. 1965, 1971, కార్గిల్ యుద్ధం.. ఇలా పలుమార్లు పాకిస్థాన్ బలగాలు అదంపూర్‌ఎయిర్‌బేస్‌పై దాడులకు ప్రయత్నించి, విఫలమయ్యాయి. ఈ నెల 9, 10 తేదీల్లో పాక్ ఈ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని ఆరు క్షిపణులను ప్రయోగించగా.. ఎయిర్‌బేస్‌కు 7 కి.మీ. దూరంలోనే మన గగనతల రక్షణ వ్యవస్థ వాటిని కూల్చివేసింది.

# రిటైర్మెంట్ తర్వాత ఏ పదవీ తీసోకోను

## న్యాయరంగానికి సేవలు కొనసాగిస్తా.. పదవీకాలం చివరిరోజున సీజేఐ సంజీవ్‌ఖన్నా స్పష్టీకరణ
## తదుపరి సీజేఐ గవాయ్ తనకు బలమైన మద్దతుదారుగా నిలిచారని వెల్లడి

న్యూఢిల్లీ, మే 13: పదవీ విరమణ అనంతరం ఏ అధికారిక పదవినీ చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సంజీవ్‌ఖన్నా స్పష్టం చేశారు. సీజేఐగా తన పదవీకాలం చివరిరోజైన మంగళవారం విధుల అనంతరం సుప్రీంకోర్టు ఆవరణలో జస్టిస్ ఖన్నా విలేకర్లతో మాట్లాడారు. రిటైర్మెంట్ అనంతరం అధికారిక పదవులను వేటినీ తీసుకోనప్పటికీ, న్యాయరంగానికి సంబంధించి సేవలను మాత్రం తప్పకుండా కొనసాగిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు జస్టిస్ గవాయ్, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కలిసి ధర్మాసనంలో జస్టిస్ ఖన్నా విధులు నిర్వర్తించారు. అనంతరం, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ తనకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఖన్నా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు విలువలను, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను, మౌలిక రాజ్యాంగ నిబంధనలను కొత్త ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ గవాయ్ కచ్చితంగా నిలబెడతారని తాను నమ్ముతున్నానన్నారు. 'జస్టిస్ గవాయ్, నేను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఒకే ఏడాది పదోన్నతి పొందాం. ప్రస్తుతం కొలీజియంలో ఉన్నాం. పలు సందర్భాల్లో మేం పరస్పరం చర్చించుకున్నాం. జస్టిస్ గవాయ్ నాకు అత్యంత బలమైన మద్దతుదారుగా నిలిచారు' అని వెల్లడించారు. న్యాయమూర్తిగా తనకు ఎన్నో మధుర జ్ఞాపకాలున్నాయని, వాటిని జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. న్యాయవ్యవస్థ అంటే న్యాయమూర్తులు మాత్రమే కాదని, బార్ (న్యాయవాదులు) కూడా దాంట్లో భాగమని, ప్రజల్లో న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని పెంచేలా చేయటంలో న్యాయవాదుల పాత్రకూడా కీలకమని తెలిపారు. విభిన్న ప్రాంతాలకు చెందిన న్యాయమూర్తులు సుప్రీంకోర్టులో ఉండటంపై జస్టిస్ ఖన్నా హర్షం వ్యక్తం చేశారు. 'దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన జడ్జిలు ఉండటం వల్ల సుప్రీంకోర్టుకు ఎనలేని బలం చేకూరింది.

వేర్వేరు నేపథ్యాలు, వేర్వేరు ఆలోచనా ధోరణులు గల న్యాయమూర్తుల మధ్య జరిగిన చర్చలు పలు రకాల పరిష్కారాలను, సరైన మార్గాన్ని చూపాయి' అని ఆయన వెల్లడించారు. జస్టిస్ గవాయ్



మాట్లాడుతూ, '1976 నాటి ఏడీఎం జబల్‌పూర్ కేసులో జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నా ఒక్కరే మైనారిటీ తీర్పునిచ్చారు. నాటి ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగ హక్కుల కోసం నిలబడ్డారు. ఆయన సోదరుడి కుమారుడైన జస్టిస్ సంజీవ్‌ఖన్నా.. తన పెద్దనాన్న వారసత్వాన్ని నిలబెట్టటమే కాదు, న్యాయవ్యవస్థ మీద తనదైన సొంత ముద్ర వేశారు' అని శ్లాఘించారు. జస్టిస్ ఖన్నాలో ఉండే స్పష్టత, నైతికనిష్ఠ, ఆయన ఇచ్చిన తీర్పులు రాజ్యాంగ విలువలకు అద్దం పడుతాయన్నారు. సుప్రీంకోర్టు ప్రతిష్ఠను జస్టిస్ ఖన్నా మరింత పెంచారని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. 'న్యాయం పట్ల మీకున్న అంకితభావం, మీరు చూపిన పారదర్శకత, యువ న్యాయవాదులకు ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనివి. కొత్తతరాలకు మీరొక ప్రమాణాన్ని నిర్దేశించారు. నాడు జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నా ఇచ్చిన మైనారిటీ తీర్పే నేడు అంతటా ప్రతిధ్వనిస్తోంది. మెజారిటీ తీర్పును అందరూ మర్చిపోయారు. జస్టిస్ హెచ్‌ఆర్ ఖన్నా సృష్టించిన ఆ జ్వాలను మీరు ముందుకు తీసుకెళ్లారు' అంటూ జస్టిస్ సంజీవ్‌ఖన్నా సేవలను కపిల్ సిబల్ కొనియాడారు.

# కశ్మీర్ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదు.. విదేశాంగ శాఖ స్పష్టీకరణ

కశ్మీర్ అంశం భారత్, పాక్‌లకు సంబంధించిన ద్వైపాక్షిక విషయమని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయంలో మూడో దేశం జోక్యాన్ని ఆమోదించమని పేర్కొంది. కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పేర్కొన్న నేపథ్యంలో విదేశాంగ శాఖ ప్రతినిధి ఈ మేరకు ప్రకటించారు.

"కశ్మీర్ అంశం భారత్, పాక్‌లకు చెందినదని మేము ఎంతోకాలంగా చెబుతున్నాము. ఈ విధానంలో ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదు. పాక్ జమ్మూకశ్మీర్‌ను చట్టవ్యతిరేకంగా ఆక్రమించుకుంది" అని అన్నారు. ట్రంప్ ఆఫర్‌పై మీడియా అడిగిన ప్రశ్నకు రణ్‌ధీర్ జైస్వాల్ ఈ మేరకు కామెంట్ చేశారు. ఇక డొనాల్ట్ ట్రంప్ పేర్కొన్న అణుయుద్ధ ముప్పుపై కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. సంప్రదాయ విధానంలోనే మిలిటరీ చర్యలు తీసుకున్నట్టు స్పష్టం చేశారు.

"పాక్ నేషనల్ కమాండ్ అథారిటీ సమావేశం జరుగుతుందని మే 10న కొన్ని వార్తలు వెలువడ్డాయి. అయితే, పాక్ దీన్ని ఆ తరువాత కొట్టి పారేసింది. అసలు ఈ కోణం లేనేలేదని పాక్ విదేశాంగ శాఖ మంత్రి స్పష్టం చేశారు."అని జైస్వాల్ అన్నారు.

"అణుబాంబు ప్రయోగాల బ్లాక్‌మెయిల్‌కు భారత్ లొంగదని మేము ముందే చెప్పారు. దీన్ని అడ్డం పెట్టుకుని సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని సహించము. ఇతర దేశాలతో చర్చల సందర్భంగా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశాము" అని అన్నారు. పాక్‌లో ఉగ్రవాదం ఓ పరిశ్రమగా మారిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్‌లో ధ్వంసం అయిన టెర్రరిస్టు నెట్‌వర్క్ భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో అమయాకుల మరణాలకు కారణమయ్యారని అన్నారు.



# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఈ ప్రచారాలను నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు, రికవరీ లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు. గతంలో ఎస్సీ, బీసీ, ఐటీడీఏ తదితర సంస్థల రుణాలు పొందిన వారు ఉన్నారని, రాజీవ్ యువ వికాసంలో కొత్త వారికి అవకాశం లభించాల్సి ఉందని భట్టి వెల్లడించారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

హరీశ్ రావు ఆరోపణలన్నీ అసత్యాలు

ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రతి రోజూ అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అసత్యాలు చెప్పడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచి, వారి శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, ధాన్యం కొనుగోలు, ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో.. ఈ విజయం రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరిని ఇస్తుందని ఉత్తమ్ పేర్కొన్నారు.

## ప్రతి జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేశామని వివరించారు. తొలిదశలో భాగంగా మీర్‌ఖాన్‌పేట్‌లోని స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్, ప్రయోగశాలలు, వసతి గృహాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటిని ఈ ఏడాది డిసెంబరు 9న లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడాది వ్యవధిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. భావితరాల అవసరాల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో నాలుగో నగరంగా 'ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయాన్ని స్థానికంగా ప్రారంభిస్తామన్నారు.

## నగరంలో పలు చోట్ల వర్షం..

హైదరాబద్ : నగరంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.తాజాగా, నగరంలోని పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా వర్షం మొదలైంది.కాగా, ఈ రోజు నుంచి మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

## కల్తీ మద్యం తాగి 17 మంది మృతి

రాత్రి పలువురు కల్తీ మద్యం తాగినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. మరణాలపై పంజాబ్ సీఎం భగవంత్ మాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇవి మరణాలు కావు. హత్యలు. బాధ్యులను వదిలిపెట్టబోం. కఠినంగా శిక్షిస్తాం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పొట్టకూటి కోసం వెళుతూ మృత్యువాత

### నలుగురు మృతి.. ముగ్గురికి తీవ్రగాయాలు
### పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదం
### ఎదురెదురుగా వేగంగా ఢీకొన్న ట్రాలీ బొలెరో, లారీ

వినుకొండటౌన్, మే 13 : పల్నాడు జిల్లా వినుకొండ మండలం శివాపురం గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వెల్లలచెరువు సమీపంలోని అడ్డరోడ్డుకు బొప్పాయి కాయల కోత పనికి యర్రగొండపాలెం సమీపంలోని గడ్డమీదపల్లెకు చెందిన పగడాల రమణారెడ్డి(45), ఆయన భార్య సుబ్బమ్మ(40), జొన్నగిరి రామాంజి (36), ఆయన భార్య అంకమ్మ(28), కన్నెబోయిన నాగమణి, పగడాల శివమ్మ, కదిరి నాగేశ్వరరావు(డ్రైవర్) ట్రాలీ బొలెరోలో వస్తున్నారు. అదే సమయంలో వినుకొండ నుంచి మార్కాపురానికి కొబ్బరికాయలతో వెళ్తున్న లారీ, కూలీలు ప్రయాణిస్తున్న బొలెరో ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నాయి. ప్రమాదంలో సుబ్బమ్మ, అంకమ్మ అక్కడికక్కడే మృతి చెందగా రమణారెడ్డి, రామాంజి వినుకొండ వైద్యశాలకు తరలిస్తుండగా మృతిచెందారు. తీవ్ర గాయాలైన నాగమణి, శివమ్మ, నాగేశ్వరరావును ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

మెరుగైన వైద్యం అందించాలి: లోకేశ్

శివాపురం వద్ద ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటనపై మంత్రి లోకేశ్ స్పందించి అధికారులను అప్రమత్తం చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబీకులను పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫోన్‌లో పరామర్శించారు.



# ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి..

ప్రధాన అటవీ సంచాలకులు
( పిసిసి ఎఫ్) శ్రీమతి సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సునీత తో మంత్రి భేటీ ..
అడవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ..
అటవీ సంపదను కాపాడుకోవాలని ఆదేశం..
ఉమ్మడి జిల్లాలో 3 పార్కుల అభివృద్ధికి చర్యలు..
అటవీ శాఖ పెండింగ్ సమస్యలపై సుదీర్ఘ చర్చ ..
ఎల్ డబ్ల్యూ ఈ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
తక్షణమే రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి.. ..
పోడు భూములలో వెదురు సాగుకు ప్రాధాన్యం
గిరిజనులకు ఆదాయ వనరులు పెంపు దిశగా అడుగులు ..









**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనదైన శైలిలో ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు విశేష కృషి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి రూపురేఖలను మారుచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంరక్షణ అభివృద్ధి గిరిజన హరిజన వర్గాల ఆదాయ వనరుల పెంపు దిశగా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటికే తీవ్రవాద ప్రభావితం ప్రాంతాల నిధుల(ఎల్ డబ్ల్యు నిధులు) నుంచి కోట్లాది రూపాయలతో రహదారుల అభివృద్ధి విస్తరణకు కృషి చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఇప్పటికే అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో పలుమార్లు భేటీ రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఎల్ డబ్ల్యూ ఈ పేజ్ 1,2,3,లలో కోట్లాది రూపాయల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారు. మిగిలిన పనులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఇప్పటికే లేఖ రాశారు. ఇదే అంశంపై మంగళవారం ప్రధాన అటవీ సంచాలకులు
(పిసిసి ఎఫ్ ) శ్రీమతి సువర్ణ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సునీత తో భేటీ అయ్యారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అటవీశాఖ పెండింగ్ సమస్యలపై సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అటవీ సంచాలకులు ( పిసిసి ఎఫ్) శ్రీమతి సువర్ణ , ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సునీత తో భేటీ అయ్యారు. ఫారెస్ట్ కు సంబంధించి ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చూడాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వన సంపదను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అడవుల సంరక్షణకు చర్యలు చేపట్టి అడవుల సంరక్షణకు నడుం బిగించాలన్నారు. అడవుల సంరక్షణతోనే మానవజాతి మనవడ సాధ్యమవుతుందని వెల్లడించారు. గత 30 40 ఏళ్ల క్రితం అడవుల సంరక్షణ అభివృద్ధికి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశేష కృషి చేసిందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రాధాన్యత లేకుండా పోయిందని నూతనంగా వచ్చిన ప్రధాన అటవీ సంచాలకులు ( పిసిసి ఎఫ్ ) శ్రీమతి సువర్ణ , ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్
ఎండి గా పూర్వవైభవం తీసుకు వచ్చేలా కృషి చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెండింగ్ రహదారులకు తక్షణమే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.
అలాగే పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఎల్ డబ్ల్యూ ఈ నూతన రహదారులు...

మంత్రి తుమ్మల ప్రత్యేకత తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులు కింద పలు రహదారుల అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఆరు రహదారులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ప్రధాన అటవీ సంచాలకులు ( పిసిసి ఎఫ్ ) శ్రీమతి సువర్ణ,
ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి ను కోరారు. వాటిలో కొత్తగూడెం జిల్లా పరిధిలో జూలూరుపాడు మండలంలో పడమటి నర్సాపురం నుంచి అన్నారుపాడు, చుంచుపల్లి మండలంలో పాత అంజనాపురం నుంచి బేతంపూడి వరకు, జూలూరుపాడు సుజాతనగర్ మండలాల్లో కొమ్ముగూడెం నుంచి రాఘవపురం వరకు, లక్ష్మీదేవి పల్లి మండలంలో హేమచంద్రపురం నుంచి జూబ్లీ పురం గుట్ట, టేకులపల్లి మండలంలో వెంకటా తండా నుంచి కుంట్ల రోడ్డు వరకు, దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి మెయిన్ రోడ్డు నుంచి ఆంధ్రప్రదేశ్ బోర్డర్ వరకు రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని కోరారు.

పార్కుల అభివృద్ధికి కీలక ఆదేశాలు...
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టూరిజం అభివృద్ధి ఆధునికాంగులతో నూతన పార్కుల నిర్మాణానికి మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మంలోని వెలుగుమట్ల పార్క్, సత్తుపల్లి, తల్లాడ మండలం %శ్రీశీ% కనిగిరి హిల్స్ ఎకో టూరిజం, కొత్తగూడెంలో ఎకో పార్కు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించారు. పర్యాటకులను ఆకర్షించేలా ఆధునిక హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో పార్కుల నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. పార్కులను అభివృద్ధి చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి జిల్లాకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తుంటారని పార్కుల అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మరింతగా మారుతాయన్నారు. అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఆదాయ వనరులకు సైతం పెంపొందించాలి...
ఏజెన్సీ ప్రాంతంలో హరిజన గిరిజనులకు ఆదాయ మార్గాల పెంపు దిశగా ప్రధాన అటవీ సంచాలకులు (పిసిసిఎఫ్) శ్రీమతి సువర్ణ,
ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో అడవుల సంరక్షణకు నడుం బిగించి, గిరిజనుల ఆదాయం పెంపొందించే మార్గాలను అన్వేషించాలన్నారు. పర్యాటక అభివృద్ధితో గిరిజనుల అభివృద్ధి చెందే అవకాశము ఉందన్నారు. పోడు భూములలో వెదురు సాగు కు శ్రీకారం చుట్టాలన్నారు. తద్వారా గిరిజనులకు ఆదాయ వనరులు పెంపొందుతాయన్నారు. వన సంరక్షణతో ప్రకృతి ఫరీడవిల్లుతుందన్నారు. గిరిజన జీవితాల్లో వెలుగులు వస్తాయని మంత్రి ఆకాంక్షించారు.

# పోరాటాలు చేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం...



## 17 న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయాల ముట్టడి... సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నగర పరిధిలోని పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈనెల 17 న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టనించనున్నట్లు సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ తెలియజేశారు. మంగళవారం నాడు స్థానిక సుందరయ్య భవనం నందు సీపీఐ(ఎం) ఖమ్మం టూ టౌన్ మండల కమిటీ సమావేశం లో వై విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు 6 గ్యారంటీల పేరుతో పథకాలు వాగ్దానం చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదని ఆరోపించారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ఆయన ప్రశ్నించారు. పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలసలు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగర పరిధిలోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. నగర పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరు చేయాలన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సరైన మాస్టర్ ప్లాన్ ని రూపొందించాలని వారు అన్నారు. అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని అనేక కారణాల చేత వాటిని ఇంకా పెండింగ్లో ఉంచారని ఆన్లైన్లో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలు తప్పదు అని తెలిపారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పైన సిపిఎం ఆధ్వర్యంలో జరగబోయే మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్,
జె వెంకన్న బాబు, డి వీరబాబు, రవీంద్ర, చిన్న హుస్సేన్, సిహెచ్ భద్రం, ఫకీరు సాహిబ్, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన... కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)ద్వారా ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన పాపిట్ల సైదమ్మకు చెక్కు మంజూరు కాగా.. గట్టయ్య సెంటర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లబ్ధిదారుకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. ఎంపీ సిఫారసుతో ఇప్పటి వరకు వెయ్యి మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ఆరోగ్యానికి భరోసాను ఇస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి...

**తల్లాడ మండలం కుర్నవల్లి లో**
**ధాన్య కొనుగోలు కేంద్రం తనిఖీ, తల్లాడ లో**
**రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్...**






ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ /తల్లాడ మే13 (అక్షరంన్యూస్)

ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని
అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.

కొనుగోలు కేంద్రానికి ఎంత మేర ధాన్యం వచ్చింది, ఎంత కొనుగోలు చేసింది, ఎంత మేర ధాన్యానికి డబ్బు చెల్లించినది అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు చేపట్టాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు.
రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్ లు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్, తల్లాడ ఎంపిడివో కార్యాలయంలో కల్లూరు డివిజన్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. మిల్లర్లు
కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం అన్లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అవసరం మేర హమాలీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, తరుగు, తాల్ పేరిట రైతుల నుండి కోతలు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. రైతుకు నష్టం కల్గిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఏ. రాజేందర్ గౌడ్, తల్లాడ తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, రామకృష్ణ, పౌరసరఫరాల ఆర్ఐ లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన జిల్లా ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13/ తల్లాడ ( అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాపా అప్పయ్య ని పరామర్శించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా వెమిశెట్టి నాగన్న కేతపల్లి భాస్కరరావు కలిశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పరిస్థితి , ప్రజల బాగోగులు గురించి వివరించారు .ఈ సందర్భంగా తల్లాడలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని, తల్లాడ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచాలని ఈ సందర్భంగావారు ఈ సందర్భంగా కోరారు నామినేట్ పదవుల్ని పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ నాయకులకు ఇవ్వాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎంఅతి త్వరలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియజేశారు



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం మే 13 (అక్షరం న్యూస్)**

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు మరియు జల్ సంచయ్ జెన్ భాగి దారి అమలు పై ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫిడెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన వారి జాబిత రూపొందించాలన్నారు. పరిశీలన పూర్తి అయిన దరఖాస్తులను ట్రైబల్,ఎస్సీ,ఎస్టీ,బిసి మరియు మైనారిటీ కార్పొరేషన్ వారీగా విభజించాలన్నారు. విభజించిన దరఖాస్తులను బ్యాంక్ అధికారుల పరిశీలన నిమిత్తం అందించాలన్నారు.రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా లో ఒంటరి మహిళలు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల ప్రత్యేక అధికారులు జాబితాను బ్యాంకు అధికారులకు అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్సు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, దరఖాస్తుదారుల యొక్క సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, గ్రామంలో ఒక యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు. గ్రామం, మండల మరియు మున్సిపల్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులు 50,000 నుండి 5 లక్షల వరకు విడివిడిగా నివేదికలు అందించాలన్నారు. మండల కమిటీ నుంచి వచ్చిన జాబితా అనంతరం మే 21 నుండి 30 వరకు జిల్లా స్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయు విధంగా ప్రణాళికల రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జెల్ సంచయ్ జెన్ భాగి దారి అమలులో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జె ఎస్ జె బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, దేశంలో ఇంకుడు గుంతల నిర్మాణంలో మన జిల్లా మొదట స్థానానికి చెరువులో ఉందని, మొదటి స్థానం పొందిన వారికి రెండు కోట్ల రూపాయల బహుమానం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫామ్ పౌండ్స్ కూడా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నామని నిన్న ఒక్కరోజే 230 పామ్ పౌండ్స్ కి మార్కింగ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో, వసతి గృహాల్లో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి.**
**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు .**



**భద్రాద్రి కొత్తగూడెం మే 13 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం మే 13 (అక్షరం న్యూస్)**

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలం అని శెట్టిపల్లి మరియు పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారుల తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుఏరియాలోవిస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ సీ ఎండి ఎన్.బలరామ్

**భద్రాద్రి కొత్తగూడెం మే 13 (అక్షరం న్యూస్)**

ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. వారితో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ ఇతర ఉన్నతాధికారులుపాల్గొన్నారు. ముందుగా కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. అనంతరం, జీఎం కార్యాలయములో అన్ని విభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు నూతన జెకే కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తితో నాణ్యతకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యస్ ఓ టూ జి.యం రామస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్, కృష్ణ మోహన్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవి కుమార్,సూపరింటెండింగ్ సర్వే అధికారి రమా మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జావాబుదారితనంగా వుంటుంది

**ప్రజా స్వామ్య పునాదులను బలోపేతం చేస్తాం**
**ప్రతి పైసా సంక్షేమం,అభివృద్ధికే ఖర్చు**
**బయ్యారం పెద్ద చెరువు,తులారాం ప్రాజెక్ట్ పై సర్వే**
**టేకుల పల్లి బయ్యారం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**టేకులపల్లి మే 13(అక్షరం న్యూస్)**

ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని మా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.మంగళ వారం నియోజక వర్గం లోని టేకులపల్లి, బయ్యారం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్టానికి వచ్చే ప్రతి పైసా సంక్షేమం,అభివృద్ధికే ఖర్చుచేస్తామని తెలిపారు.నిరంతరం ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేస్తూ ప్రజల అభివృద్ధికోసం ఆలోచన చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం ఒక వరం లాంటిదని,ఎవరి కాళ్ళ పై వారు నిలబడి ఆర్ధిక ప్రగతి సాధించేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుంద

న్నారు.రాజీవ్ రుణాలపై సోషల్ మీడియా,కొన్ని సంస్థలు చెడు ప్రచారం చేస్తున్నాయని, సివిల్ స్కోర్ తో రాజీవ్ యువ వికాసం పథకం రుణాలకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసారు.ఇంతకు ముందు ఆయా కార్పొరేషన్ ల ద్వారా రుణాలుతీసుకొనిఉంటే,వారికి కాకుండా కొత్త వారికి అవకాశం ఇస్తామని అన్నారు.భారత దేశం లో ఒకే సంవత్సరంలో ఇప్పటివరకు నిరుద్యోగ యువకుల కోసం 9 వేలు ఖర్చు చేస్తున్న రాష్ట్రం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని,

దీని ద్వారా సంపద సృష్టించ వచ్చని, పదేళ్ల లో ఉద్యోగాలు ఇవ్వలేదని, సెల్ఫ్ ఎంప్లాయి మెంట్ స్కీమ్ లు పెట్టకుండా గత ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలు ఆవిరి చేసిందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను చిన్నా భిన్నం చేసిన,గత ప్రభుత్వ తప్పిదాలని సరి చేసుకుంటూ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.మా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక యాభై వేల ఉద్యోగాలు,

ఇచ్చామని,మరో యాభై వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలండర్ విడుదల చేశామన్నారు.

బయ్యారం,పెద్ద చెరువు,

తులారాం ప్రాజెక్ట్ విషయం తన దృష్టికి తీసుకొచ్చారని,

దాని పై నివేదిక తెప్పించుకొని సమస్య పరిష్కారానికి కృషి చేసి ఈ ప్రాంతానికి నీళ్లు అందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినప్పటికీ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసేందు

కు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించిన గత పాలకులు చేసిన తప్పిదాలు తెలంగాణ రాష్ట్రానికి శాపాలుగా మారాయని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలు ఒక్కొక్కటి బయటపడుతున్న క్రమంలో తట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విష ప్రచారం విమర్శలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని, రాష్ట్ర పరిస్థితి అర్థం చేసుకొని ప్రజలు సహకరించేం

దుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ ప్రయాణంలో చిన్న చిన్న ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ వాటిని అధికమిస్తూ రానున్న కాలంలో రాష్ట్రాన్ని ప్రగతివైపు పయనింప చేసే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ప్రజల ప్రభుత్వం ఉండరాదని బిఆర్ఎస్ కుట్రలు పన్నుతుందనున్నారు

గత పది సంవత్సరాలు దోపిడీ మూలంగానే రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం రాష్ట్ర ప్రజలకు అందలేదన్నారుగత ప్రభుత్వం గిరిజన మహిళ రైతులను చెట్టుకు కట్టేసి కొట్టిందనీ గుర్తుకు చేసారు.ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారనీ తెలిపారు.

గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం ఉండరాదని టిఆర్ఎస్ కుట్రలు చేస్తుంది ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని గత పాలకుల చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఆనాడు వారు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును గత పాలకులు దోపిడీ చేయడం మూలంగానే నేడు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా పోయాయి అన్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితేమహిళలనిచూడకుండా గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టింది అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని వారి చేతికి అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు అన్నారు. పదేళ్ల కాలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు, ఏ ఒక్క దళితునికి మూడెకరాల భూమి పంపిణీ చేయలేదు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు, ప్రతి మండలంలో కేజీ టు పీజీ పాఠశాలలో నెలకొల్పుతామన్నారు దాన్ని పక్కన పడేశారు. 7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదు అన్నారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కేసిఆర్ కుటుంబం మాట్లాడుతుందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు.ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. 10 సంవత్సరాలు పాటు పాలించిన కేసీఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదు అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి వంటి ఏ పథకాన్ని ఆపలేదు రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు.

# రాగినేడు రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు**



**పెద్దపల్లి రూరల్ మే 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం, రాగినేడు గ్రామంలో శ్రీ.రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

### జూన్ 5 లోపు ఐ.ఐ.హెచ్.టి.లో ప్రవేశం కొరకు

# దరఖాస్తు సమర్పించాలి

## .. చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్

**పెద్దపల్లి, ప్రతినిధి మే 13 అక్షరం న్యూస్:**

జూన్ 5 లోపు ఐ.ఐ.హెచ్.టి. లో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 2025-26 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) బరఘ నందు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లోమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువకులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాగేల్లి సాంబయ్యను పరామర్శించిన ఓసి 2 మైన్ స్టాప్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 14 అక్షరం న్యూస్:**

ఆర్జి-3, ఏ పి ఏ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సింగరేణి మైన్ స్టాఫ్ నాయకులు నాగేల్లి సాంబయ్య తల్లి అయినటువంటి నాగేల్లి గట్టమ్మ ఇటీవల పరమపదించిన విషయం తెలుసుకొని మంగళవారం సాంబయ్య ని పరమార్శించి సంతాపం తెలియజేసిన ఓసీపీ 2 మైన్ స్టాప్ నాయకులు బత్తుల రమేష్, ఎండీ సాదిక్, మహేష్ని వెంకటేశం, దొంతుల శ్రీనివాస్. వి శ్రీనివాస్, తహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# మండలంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేయాలి



### ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలం రత్నాపూర్ లో నెలకొల్పుతున్న ఇండస్ట్రియల్ కారిడార్ కోకోకోలా కంపెనీలో రామగిరి మండలంలోని యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సోమవారం హైదరాబాదులోని సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేసిన రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు తమ స్వగ్రామం మరియు తమ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగం లభిస్తుందని తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం మరియు రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. మరి ముఖ్యంగా రత్నాపూర్ గ్రామ మరియు రామగిరి మండల మహిళా మాతలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతానికి డెవలప్ చేస్తానని మంత్రి గంట పదంగా చెప్పారు.. రత్నాపూర్ రైతు సోదరులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ , రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య పొన్నం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు మట్ట రాజకుమార్‌రైతులు కొండ్రు అంజన్న కొడాలి సాది ధర్మముల వెంకటేష్ కండె పోషం,కెక్కర్ల శ్రీనివాస్ దాసరి రామచంద్ర తొట్ల రాయమల్లు యాదవ్ కండె గట్టయ్య, మన్నాల రవీందర్ మండల మన్నాల రాజు,దాసరి సురేష్, గొర్రె కొమురయ్య యాదవ్ , బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల,రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం మన్నల లాలు మన్నల శ్రీనివాస్ సాయి సంజయ్ వర్మ, రావికంటి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఐన్టియుసి మాత్రమే

## - సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్:**

కార్మిక హక్కుల కోసం ఎల్లప్పుడు పోరాటం చేసి పోరాడేది ఐ ఎన్ టి యు సి మాత్రమే అని ఎస్సీ ఎంఎల్యూ - ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టియుసి ఆర్ జి త్రీ ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ నెల 8వ తారీకు నాడు హైదరాబాద్ నారాయణగూడ ఐ ఎన్ టి యు సి ఆఫీసులో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్- ఐ ఎన్ టి యు సి కోర్ కమిటీ సమావేశానికి కోర్ కమిటీ సభ్యులతోపాటు అన్ని ఏరియాలకు సంబంధించిన వైస్ ప్రెసిడెంట్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది

,ఇట్టి సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం గురించి ప్రణాళిక తయారు చేయడం జరిగింది, అనంతరం జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి తో చర్చించడం జరిగింది, అనంతనం సి ఎం డి బలరాం నాయక్ ని కలిసి మెమోరండం ఇచ్చి ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది సి ఎండి సానుకూలంగా స్పందించడం జరిగింది, ఇట్టి విషయాల గురించి ప్రభుత్వ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని కలిసి సింగరేణి సంస్థ మన రాష్ట్రంలోనే గాక వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంతోపాటు, సోలార్, విండ్ ప్రాజెక్టుల పైన కూడా దృష్టి పెట్టింది, కాబట్టి సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాల ద్వారా వచ్చిన యువత పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసినవారు వేల సంఖ్యలో ఉన్నారు, దాంట్లో అమ్మాయిలు కూడా ఉన్నారు,

కాబట్టి ఒక సాఫ్ట్వేర్ కంపెనీ నెలకొల్పాలని అదేవిధంగా సింగరేణికి సంబంధించిన అనేక పనిముట్లు తయారు చేసే ఫ్యాక్టరీలను సింగరేణి ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది,అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలవడం జరిగింది. సొంత ఇంటికల కొరకు సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని చెప్పి కోరడం జరిగింది, ఈ విధమైన సమస్యల పరిష్కారానికి మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా చేస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది,

అనంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ జి త్రి ఏరియాలో మ్యాన్ పవర్ తక్కువ ఉండడం వలన ఇబ్బంది పడుతున్న సమయంలో, అదేవిధంగా ఏ ఎల్ పి నుండి చాలా కాలంగా సర్ఫేస్ తీసుకోకపోవడం, మేనేజ్మెంట్ తోని మాట్లాడి 150 మంది జనరల్ అసిస్టెంట్ లను ఓపెన్ కాస్ట్ కు పారదర్శకంగా వేయించిన ఘనత ఐ ఎన్ టి యు సి దే అని అన్నారుఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శులు గడ్డం తిరుపతి, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి ఆర్ జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు కే సదానందం, బ్రాంచ్ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, సాయి కృష్ణ, బ్రాంచ్ అడ్వైజర్ జే దామోదర్ రావు, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎమ్ రాజకుమార్, పిట్ కార్యదర్శిలు జి వెంకటస్వామి, మండల కొమురయ్య, అసిస్టెంట్ ఫీట్ కార్యదర్శులు ఎం వెంకటేష్, ఐ రెడ్డి మధు, సర్వన్, నాయకులు ప్రేమ్ కుమార్, సదానందం, శ్రీనివాస్, తారాచంద్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి టౌన్ మే 12 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు తడి చెత్త పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పోడి చెత్త సేకరించడం జరుగుతుందని మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు మార్కెట్ జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ

**చేసిన.. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13/ వైరా (అక్షరంన్యూస్)**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన పెద్ద మునగాల గ్రామానికి చెందిన చావగాని నాగమణి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 25000 రూపాయల చెక్కులు ముళ్లగిరి గోపి కి 35000 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు మత్య సేక అధ్యక్షులు పిట్టల వెంజటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను వారు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకత్వం లో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని గ్రామల్లో సీసీ రోడ్లు. అర్హులైన పెదలకు ఇందిరమ్మ ఇళ్ళు రాజీవ్ యువ వికాశం వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం పెదల ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతీ అని రాబోయే రోజుల్లో అన్ని పథకాలు అమల్లోకి వస్తాయి అని అందరికి అండగా ఉంటామని తెలుపారు. ఈ కార్యకరంలో రాజారపు చిన్ని మరికంటి బ్రహ్మం సంగీపు చిలుకూరు గుగ్గిళ్ల క్షేత్రయ్య గుడిపల్లి నరేష్ గోపి పాల్గొన్నారు.

# మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం...

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గంలో మండలాల వారిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ అబ్జర్వర్ మంగళవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేక సమావేశమై

పార్టీ నిర్మాణంలో మీరు గ్రామస్థాయి నుంచి బూత్ లెవెల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని అన్ని కమిటీలు నిర్వహించే క్యాడర్ను పెంచాలని పట్టణాల మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల వారీగా అధ్యక్షులు నియమించి పార్టీ బలోపేతానికి చేయాలని మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షుడుని నియమించి పార్టీ బలోపేతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, అనుమోలు కృష్ణార్జున్ రావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, కారేపల్లి సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్.. నాయకులు పాలేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.....

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 13 అక్షరం న్యూస్:**




రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా రామగుండం-3 ఏరియా ఉపరితల గనులలో ఖాళీగా ఉన్న టెక్నీషన్లను, సూపర్వైజర్లను అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న సీనియర్ సీనియర్ టెక్నీషియన్లకు అవకాశం కల్పించడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేస్తున్న వారికి గమ్ షూస్ కంపనీ ఇవ్వడం, నూతన ఎస్.డి.ఎల్, ఎల్.హెచ్.డి లు కొనుగోలు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో అందరికీ అలవెన్సు ఇవ్వడం, ఓసిపి-1, ఓసిపి- 2 లలో గ్రేడర్స్, డోజర్స్ , వాటర్ ట్యాంకర్స్ అవలబులిటి పెంచి అందుబాటులో ఉంచడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పరికరాలు అమర్చడం, పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు, కుర్చీలు మొదలగు పరికరాలు అమర్చడం, మోటర్ వెహికిల్ డ్రైవర్లలకు బూట్లు ఇవ్వడం, కాలనీ, గనుల వద్ద కోతుల బెడతా ను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడం, లాంటి ఎనిమిది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు వై.వి.రావు, డి.తిరుపతి రావు, గంగాధర్, రాజు, ఎస్వోటుజిఎంలు బండి సత్యనారాయణ, బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధి పతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయభాస్కర్, చంద్ర శేఖర్, అధికారులు మతీన్ హుస్సేన్, షబిరోద్దిన్, కోటయ్య, పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి కృషితో..

## 30ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మోక్షం..

### మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో ప్రత్యేక భేటీ. చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా మరోచోట దుకాణాల ఏర్పాటుకు హామీ కృతజ్ఞతలు తెలిపిన దుకాణదారులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13( అక్షరంన్యూస్)**

ఖమ్మం:జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఇరుకు రోడ్డు, దాని వెంట దుకాణాలతో రద్దీ ఏర్పడి రైల్వే ప్రయాణికులు, ప్రజలు, వాహన దారులు ఇబ్బంది పడుతున్న సమస్యకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవ తో.. పరిష్కారం లభించబోతోంది. ఇటీవల కాలంలో.. రైల్వే స్టేషన్ లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను ఎంపీ రఘురాం రెడ్డి రెండుసార్లు పరిశీలించిన సందర్భాల్లో.. రోడ్డు విస్తరణ లేక ఇబ్బంది పడుతున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. ఆ తర్వాత రైల్వే జీఎంను కలిసి ప్రాధాన్యతను వివరించగా.. ఆమోదం లభించింది. ఈ క్రమంలో మంగళవారం పలువురు చిరు వ్యాపారులతో కలిసి..మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ అభిషేక్ అగస్త్యను ఎంపీ కలిశారు. దుకాణాలు నిర్వహించే వారికి.. రోడ్డు విస్తరణ తర్వాత ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని సూచించగా.. అందుకు కమిషనర్ అంగీకరించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో.. గత 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించబోతోంది. ఎంపీ రఘురాం రెడ్డి ఎంతో చొరవ చూపి..రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, అలాగే.. తమ జీవనోపాధి దెబ్బ తినకుండా.. ప్రత్యామ్నాయం చూపారని పేర్కొంటూ అక్కడి చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.





# బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే/ 13 వైరా (అక్షరంన్యూస్ )**

లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అనే ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా 2009లో ప్రారంభించి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, ఇప్పటి వరకు 40,000 వేల కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఈ హాస్పిటల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా, వరంగల్ మరియు పక్క రాష్ట్రం అయిన ఏపీ నుండి కూడా అనేక వేల మంది నిరంతరం వైద్య సేవలు పొందుతున్నారు. ఈ హాస్పిటల్ ద్వారా ముగ్గురు క్యాలిఫైడ్ డాక్టర్స్, 20 మంంది సిబ్బందితో అతి తక్కుల ఫీజుతో మరియు అతి తక్కువ ఖర్చుతో కొంత మందికి పూర్తి ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం జరుగుతుంది. మా సంస్థ తరపున ఉచితంగా కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, వీల్ ఛైర్లు, ఫ్రిజర్ బాక్సులు, ల్యాప్టాప్లు అందించడం జరుగుతుంది. ఉచిత సేవలతో పాటు ఇన్ని వేల ఆపరేషన్లు నిర్వహించేటప్పుడు బీ.పీ, షుగర్, గ్లాకామా పేషంటికి సహజంగానే చిన్న చిన్న ఇబ్బందులు వస్తాయి. వైరాలో ఉన్న ఏకైక స్వచ్ఛంద సంస్థ మరియు ఉచిత కంటి చికిత్స నిర్వహించే సంస్థ కూడా మాదే. దానిని ఆధారంగా చేసుకోని అక్షిత అనే పేపర్ ద్వారా మా మీద చెడు రాతలు రాస్తూ డాక్టర్ని బ్లాక్మెయిల్ చేస్తూ చెడు ప్రచారం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే వ్యక్తి వేరే హాస్పిటల్ మీద కూడా చెడు రాతలు రాస్తూ డాక్టర్ని భయభ్రాంతులకి గురి చేస్తున్నారు. మాకు మీడియా మీద అపారమైనటువంటి గౌరవం, నమ్మకం కూడా ఉంది. ఇటువంటి వైరాతో సంబంధం లేని తల్లాడ మండలానికి చెందిన చలపతి గౌడ్ అను వ్యక్తి 2 పేపర్లను ఆసరా చేసుకోని డాక్టర్ల మీద చెడు ప్రచారం చేస్తున్నారు. ఈ అక్షిత పేపర్ ప్రభుత్వ గుర్తింపు ఉందా లేదా అని ఆరా తీయగలరు. అక్షిత తప్పుడు కథనాలు రాయడం ద్వారా మా హాస్పిటల్ ఇమేజ్, ప్రతిష్ట దెబ్బతింటున్నాయి. మా హాస్పిటల్ ద్వారా అనేక మంది వైద్యులు కూడా మా దగ్గర శిక్షణ పొందుతున్నారు. ఇటువంటి మంచి పేరున్న సంస్థ మీద కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. మా హాస్పిటల్ గురించి నిజానిజాలు తెలియాలంటే ప్రజలలో ఆరా తీయగలరు. దయచేసి ఆ వృత్తి మీద తగు చర్యలు తీసుకోని మమ్మల్ని ఆ వ్యక్తి బారి నుండి కాపాడగలరని పోలీస్ స్టేషనచేశార లయన్స్ క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు.

# రాష్ట్ర ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గా నియమితులైన సందీప్ కుమార్ సుల్తాన్యాను రామగుండం సంవత్సర సభ్యులు. వక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం కలిసి పలు అంశాలు చర్చించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుల్తానియా పాలనాపరమైన అనుభవం, పరిపక్వత మరియు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో విశిష్టమైన పేరు సంపాదించుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందిన ఈ నిజాయితీ పరుడు, ఫైనాన్స్ శాఖ వంటి కీలక విభాగానికి మార్గనిర్దేశకుడిగా నియమితులవడం రాష్ట్ర అభివృద్ధికి గొప్ప శుభపరిణామం.” అని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడేలా, పారదర్శకత మరియు సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి సుల్తానియా తన సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన తీసుకొచ్చే విధానాలు మరియు నిర్ణయాలు, వనరుల సమర్థ వినియోగం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మరింత మెరుగుపరుస్తాయని ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేలా, అభివృద్ధి ప్రణాళికల్లో పాల్గొనేటటువంటి ఆర్థిక సహాయాల సమీకరణకు సుల్తానియా మార్గదర్శకత ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. ఆయన అనుభవం, విజ్ఞానం ప్రజలకు ప్రయోజనకరంగా నిలుస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.“మానవీయత, సమర్థత, నియమ నిబద్ధత కలిగిన నాయకత్వానికి ప్రతీక అయిన సుల్తానియా సేవలు మా రాష్ట్రానికి వరంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను” అని రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు.తుదకు... సుల్తానియా కి కొత్త బాధ్యతలలో విజయాల వృద్ధిని కోరుతూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత గణనీయంగా ఉండాలని ఆకాంక్షించారు.



# అంబేద్కర్ నగర్లో బడిబాట..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 /వైరా (అక్షరంన్యూస్)**
అంబేద్కర్ నగర్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఏన్కూర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో గల సౌకర్యాలు, పాఠశాలలో ఉచితంగా ఇస్తున్న టెక్స్ట్ బుక్కులు ,నోటుబుక్కులు ఉచిత దుస్తులు ,మధ్యాహ్న భోజన పథకం ల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. అనుభవ జ్ఞాన ఉపాధ్యాయులు కూడా ఉన్నందున తమ పిల్లలందరినీ తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకే పంపాలని కోరారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రాఘవరావు పుల్లయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ మిర్చి ధర క్వింటా రూ 10374 ప్రకటించడం మోసపూరిత చర్య ..

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 /వైరా (అక్షరంన్యూస్)**
ముదిగొండ:- తెలంగాణ మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకాన్ని వర్తింప చేసేందుకు ప్రకటించిన క్వింటాకు రూ 10374 మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, మంగళవారం ముదిగొండ రాఘవ పురం, వెంకటాపురం గ్రామాల్లో మాజీ సర్పంచ్ భట్టు పురుషోత్తం,కందుల భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన మరింత గా రైతులను నష్టపరిచే విధంగా ఉందని అన్నారు.ఏప్రియల్ 4 కిషన్ రెడ్డి లేఖ కు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ స్పందన నేల రోజుల తర్వాత వచ్చిన రైతులకు ఉపయోగం లేదని తెలంగాణ రాష్ట్రం లో ఖమ్మం కేంద్రంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు,

ప్రస్తుతం ప్రకటించిన ధర10374 కంటే తక్కువ ధర రైతులు కు వచ్చిన సమయంలో కూడా నేరుగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొదటి బ్యాలెన్స్ డబ్బు చెల్లించే విధంగా నిర్ణయం చేసింది అని ఇది మిర్చి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు, మిర్చిని పండించేందుకు అయిన ఖర్చు కంటే మార్కెట్ ధర తక్కువ ఉన్నప్పుడు ఈ పథకం లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నటం హాస్యాస్పదం అని అన్నారు, గత ఐదు సంవత్సరాలుగా మిర్చి ఎర్రనల్లి నల్ల నల్లి, వేరు కుళ్ళు డు వైరస్ తో దిగుబడి ఘన నీయం గా తగ్గి మిర్చి క్వింటాకు దిగుబడి ఖర్చు రూ 18వేల రూపాయలు నుంచి 20 వేల రూపాయలు ఉందని నిజం గా మిర్చి రైతులను కేంద్ర ప్రభుత్వం అదుకోవాలనే ఉద్దేశం ఉంటే కనీస మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మార్కెట్ జోక్య పథకం లో భాగంగా నిర్ణయం చేసి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ హార్తల్ లో కార్మికులు, రైతులు విజయవంతం చేయాలని కోరారు ,ఈ సదస్సులో రాయల శ్రీనివాసరావు, వేల్పుల భద్రయ్య, మెట్టల సతీష్, రైతు సంఘం ముదిగొండ అధ్యక్ష కార్యదర్శులు చింతల పెద్ద వెంకటేశ్వర్లు , బుర్ర ధర్మయ్య చిన్నబోయిన వెంకన్న, బుర్ర వెంకన్న,శెట్టిబోయిన వెంకటేశ్వర్లు, గొట్టుముక్కల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

## టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ. వెంకన్న జి రామయ్య







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13/ తల్లాడ (అక్షరంన్యూస్ )**
కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ. వెంకన్న జి రామయ్య పిలుపునిచ్చారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తల్లాడ ఏన్కూర్ ఏరియా కమిటీ సమావేశం తల్లాడలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు ప్రభుత్వ పరిశ్రమలను అప్పనంగా కట్టబెడుతుందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ పేరుతోటి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టపెట్టడం వల్ల కార్మికులను ఉద్యోగాల నుండి బలవంతంగా తొలగిస్తున్నారని ఫలితంగా వారు నిరాశ్రయులవుతున్నారని కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారుఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, గ్రామపంచాయతీ కార్మికులకు, ఆశ అంగన్వాడి వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని . హ మాలి కార్మికులకు మోటారు, ఆటోవర్కర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పని భద్రతను కల్పించాలని . సింగరేణి కోల్ మైన్స్ లలో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలు కనుగుణంగా జీతాలు పెంచాలని. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని, వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.దేశంలో కోట్లాదిమంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేవని కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ను తీసుకురావటం చాలా దుర్మార్గమైనదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సమ్మెలో సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని చంపిన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. లిఈ సమావేశంలో తల్లాడ ఏన్కూర్ ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పటాన్ నాగుల మీరా డి శ్రీనివాసరావు జిల్లాకార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా ఏరియా కమిటీ కార్యవర్గ సభ్యులుజీ నాగయ్య కిషోర్ టి శ్రీను బడే మియా పుల్లారావు రాఘవ రమణ రాఘవ వెంకటేశ్వర్లు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయంలో 100% ఉత్తీర్ణత

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**









ఎన్ టి పి సి కేంద్రీయ విద్యాలయం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించింది. మంగళవారం విడుదలైన సిబిఎస్సి ఇంటర్ ఫలితాలలో ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయంలో పరీక్ష రాసిన 18 మంది బాల బాలికలు మొత్తం ఉత్తీర్ణత సాధించారు. ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సింగర్ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులను సిబ్బందిని అభినందించారు. కె.వ ప్రిన్సిపల్ శోభన్ బాబు విద్యార్థులను ప్రశంసించారు 100% ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని ఉపాధ్యాయని ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు. ఇంటర్మీడియట్ సైన్స్ విభాగంలో12 మంది విద్యార్థులు గు 100%. ఉత్త త సాధించడం జరిగింది. దీనిలో పెండ్యాలా అగస్త్య శర్మ398 కుడితే ప్రద్యుమ్మ రావు 396 79.2% టా పర్ గా నిలిచారు. కొమర్స్ విభాగంలో పిశికేశ్. ఎ సాధించి, 88.2% శాతం మార్కులతో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు.

# నూతన వధువును ఆశీర్వదించిన.. వేరంశెట్టి సీతారాములు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ 1 వ వార్డ్ లో పాలపాటి యోహాను కుమార్తె పాలపాటి అమల ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న వైరా కాంగ్రెస్ పార్టీ టౌన్ నాయకులు వీరంశెట్టి సీతారాములు నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల జాకొబు,బుడిగి వెంకన్న,రాయపూడి కన్నయ్య, వనమా క్రాంతి,, గాజుల మహేష్,దాసరి నాగరాజు, కడారి లవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య కన్నాయపల్లి బొడ్రాయి వద్దా అభివృద్ధిపై చర్చకు రా.. తేల్చుకుందా%శీ

## గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు సవాల్






**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 13**
: మాజీ ఎమ్మెల్యేరాజయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు హెచ్చరించారు మంగళవారం రఘునాథపల్లి మండలం లోని కన్నయపల్లి గ్రామాన్ని జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చంద్ర రెడ్డితో కలిసి సందర్శించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ కడియం శ్రీహరి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతుంటే చూసి ఓర్వలేక రాజయ్య మతి భ్రమించి మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజయ్య నియోజకవర్గానికి చేసింది ఏంటో తెలుపాలని అన్నారు. కడియం శ్రీహరి గెలిచిన సంవత్సరం కాలంలో నియోజకవర్గానికి 800 కోట్ల నిధులు మంజూరు చేయించాడని తెలిపారు.

మాటకు ముందు అభివృద్ధి పై చర్చ రావాలంటున్న రాజయ్య నీకు దమ్ము ధైర్యం ఉంటే కన్నాయి పల్లి గ్రామ బొడ్రాయి వద్దకు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాలు విసిరాడు. నీతో అభివృద్ధిపై చర్చించడానికి కడియం శ్రీహరి అవసరం లేదని, మండల స్థాయి నాయకుడైన సరిపోతాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ జెడ్పీటీసి బొల్లం అజయ్, జిల్లా నాయకులు నామల బుచ్చయ్య, గొరిగె రవి, గాదె మహేందర్ రెడ్డి,లోనే శ్రవణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, ఉపేందర్,రచ్చ సోమనాథ్, మల్లేష్, సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 1090 కోట్ల పనులకు మూడు సంస్థల బిడ్లు!

## కేబీఆర్ పార్కు చుట్టూ రెండు ప్యాకేజీలుగా పనులు




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం చేపట్టిన 'హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ)' ప్రాజెక్టుల్లో కీలక అడుగు పడింది. కేబీఆర్ పార్కు చుట్టూ స్టీల్ వంతెనలు, అండర్‌పాసల నిర్మాణానికి మూడు సంస్థలు ముందుకు వచ్చాయి. రూ.580 కోట్లతో ప్యాకేజీ-1లో భాగంగా జూబ్లీ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్కు ప్రవేశ ద్వారం, ముగ్ధ జంక్షన్ల వద్దబీ రూ.510 కోట్లతో ప్యాకేజీ-2లో భాగంగా జూబ్లీహిల్స్ రోడ్ నంబరు-45, ఫిల్మ్‌నగర్, మహారాజ అగ్రసేన్, క్యాన్సర్ ఆస్పత్రి జంక్షన్ల వద్ద ప్రాజెక్టుల కోసం ఫిబ్రవరి 22న జీహెచ్‌ఎంసీ టెండర్ నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం సాయంత్రం గడువు ముగియగా.. బల్దియా అధికారులు టెండర్ బాక్స్ తెరిచారు. ఎం.వెంకట్‌రావు(ఎంవీఆర్), మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ(ఎన్‌సీసీ) బిడ్ వేశాయి.సాంకేతిక, ప్రైస్ బిడ్ పరిశీలన ప్రారంభమైంది. కాగా, సాంకే తికంగా ఆయా సంస్థలకు ప్రాజెక్టులు నిర్మించే అర్హత ఉందా..? అన్నది మొదట పరిశీలిం చనున్నారు. అనంతరం అర్హత ఉన్న సంస్థల్లో తక్కువ కోట్ చేసిన రెండు సంస్థలను ఎంపిక చేసి.. కమిషనర్ ఆఫ్ టెండర్స్ (సీవోటీ)కు పంపుతారు. సీవోటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత వివరాలు ప్రభు త్వానికి వెళ్తాయి. సర్కారు ఆమోదం అనంతరం ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేందుకు నెలన్నర నుంచి రెండు నెలలు పడుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆ లోపు పార్కు చుట్టూ ఆస్తుల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది.

# నాలుగు బోర్లున్నా ట్యాంకర్ నీళ్లే దిక్కు..

## పంటను కాపాడుకునేందుకు రైతన్న కష్టాలు



**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన రైతు ఇటికాల వెంకట్‌రెడ్డి తన పంటను కాపాడుకునేందుకు నిత్యం నానా అవస్థలు పడుతున్నాడు. తన పొలంలో నాలుగు బోర్లున్నపట్టికి తన సాగు ప్రశ్నార్థకంగా మారింది. నాలుగు బోర్లలో ఇప్పటికే ఇటివల కాలంలోనే మూడు బోర్లు పూర్తిగా వట్టి పోయినవి. ఒక బోరు మాత్రం ఆపుతూ అంతంత మాత్రంగానే పోస్తున్నది. తనకున్న 12 ఎకరాల పొలానికిగాను పంటకు నీరందుతుందో లేదోననే సందేహంతో 6 ఎకరాల పొలంలో యాసంగిలో వరిపంటను సాగు చేశాడు. మొదట్లో పంట బాగానే ఉన్నప్పటికి మండలంలో నెలకొన్న కరువులో భాగంగా ఇటివలే అతని బోర్లు అడుగంటి పోయాయి. ఉన్న ఒక్క బోరుతో పంట తడారకపోవడంతో మండుతున్న ఎండలకు క్రమంగా ఎండి పోవడం మొదలైంది. దీంతో రైతు చేసేదేమిలేక కళ్లముందు ఎండిపోతున్న పంటను కాపాడుకునేందుకు సాహసం చేశాడు. ఒక్కో ట్యాంకరు నీటికి రూ.1000 ఖర్చు చేసి నీటి ట్యాంకర్ ద్వారా పంట చేనుకు నీరందించడం మొదలు పెట్టాడు. చేతి కొచ్చిన పంటను పొట్ట దశలో ఎండి పోకుండా రోజుకు నాలుగైదు వేలు ఖర్చు చేసి పంటకు నీరందిస్తున్నాడు.

అయినప్పటికి ఒకవైపు నీరు పెడుతుంటే మరో వైపు పంట ఎండు ముఖం పడుతున్నది. దీంతో చేసేదేమిలేక వెంటక్‌రెడ్డి ఆందోళన చెందుతున్నాడు. పంట పూర్తిగా ఎండిపోతే పశువుల పాలు కాక తప్పదని వాపోతున్నాడు. వేలాది రూపాయల పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పదేళ్ల కాలంలో ఎన్నడు ఇంతటి కరువును చూడలేదని ఈ సారి పంటల సాగు ప్రశ్నార్థకంగా మారిందని వాపోతున్నాడు. గత పదేళ్లు చెరువులు, కుంటలు నీటితో కళకళలాడాయని ప్రస్తుతం ఎండిపోవడంతో భూగర్భ జలాలలు అడుగంటి రైతులకు సాగునీటి కష్టాలు వచ్చినట్లు పేర్కొన్నారు. పంటలు ఎండిపోవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో పంటలెండి పోతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం కన్నెత్తి చూడటంలేదని వాపోతున్నాడు. పంటలెండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు. రైతులకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాడు. ఇలాంటి ఘటనలు మండలంలో కోకొల్లలుగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో వ్యవసాయం ఎలా ఉంటుందోనని ఊహించుకుంటేనే భయంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే రోడెక్కి ఆందోళనలు చేయనున్నట్లు రైతులు హెచ్చరిస్తున్నారు.

# క్యాన్సర్ చికిత్సతో సైడ్ ఎఫెక్ట్స్.. ఆసుపత్రిలో చేరిన కింగ్ చార్లెస్

బ్రిటన్ రాజు చార్లెస్-3 మరోసారి ఆసుపత్రిలో చేరారు. ఇటీవలే ఆయన క్యాన్సర్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్నారు. అయితే, ఆ చికిత్స కారణంగా సైడ్ ఎఫెక్ట్స్ రావడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన లండన్‌లోని ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు బకింగ్ హామ్ ప్యాలెస్ వెల్లడించింది. మరోవైపు కింగ్ చార్లెస్ ఆసుపత్రిలో చేరడంతో అధికారిక కార్యక్రమాలన్నీ వాయిదా వేసినట్లు పేర్కొంది. కాగా, 76 ఏండ్ల చార్లెస్ -3 క్యాన్సర్ బారిన పడినట్లు గతేడాది ఫిబ్రవరిలో నిర్ధరణ అయ్యింది. ప్రొస్టేట్‌కు చికిత్స సందర్భంగా వైద్య పరీక్షల్లో వ్యాధి బయటపడింది. అప్పటి నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అయితే అది ఏ రకమైన క్యాన్సరనేది అధికారికంగా వెల్లడించలేదు. ఇటీవలే బెంగళూరుకు వచ్చి కూడా వైద్యం చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు క్యాన్సర్ చికిత్స కారణంగా సైడ్ ఎఫెక్ట్స్ రావడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరారు. 76 ఏండ్ల చార్లెస్-3 తన తల్లి క్వీన్ ఎలిజబెత్ మరణంతో 2022, సెప్టెంబర్ 8న రాజుగా బాధ్యతలు చేపట్టారు. 2023, మే 6న పట్టాభిషేకం చేశారు.

# అలాంటి చెల్లింపులతో ఖాతాలో డబ్బులు ఉండట్లే

## ప్రభుత్వ పుస్తకాల్లో గ్యారెంటీ అప్పులు కనిపించట్లే

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

కార్పొరేషన్ల పేరిట సేకరించిన రుణాలకు ప్రభుత్వ ఖాతాల నుంచి అసలు, వడ్డీలు చెల్లించడాన్ని 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)' తప్పు పట్టింది. ఇలా చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖాతాలో సరైన నిల్వలు ఉండడం లేదని ఆక్షేపించింది. కార్పొరేషన్ల పేర తీసుకుంటున్న గ్యారెంటీ రుణాలు ప్రభుత్వ ఖాతాల్లో ఎక్కడా కనిపించడం లేదు కానీ, అసలు, వడ్డీ చెల్లింపులు మాత్రం దర్శనమిస్తున్నాయని తెలిపింది. ఇది ప్రభుత్వ ఖాతాలోని నిల్వపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, ప్రభుత్వ అప్పులను తక్కువ చేసి చూపుతున్నట్లు అర్థమవుతుందని పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక ఖాతాలపై కాగ్ రూపొందించిన నివేదికను ప్రభుత్వం గురువారం శాసనసభలో ప్రవేశపెట్టింది. రాష్ట్ర అప్పులు, గ్యారెంటీ అప్పులు, రాబడులు, వ్యయాలు, మూలధన వ్యయం తదితర అంశాలను కాగ్ వివరించింది. తీసుకున్న అప్పులకు సంబంధించి ప్రభుత్వ ఖాతాలో చాలా తక్కువ నిల్వ కనిపిస్తోందని తెలిపింది. 2024 మార్చి 31 నాటికి అప్పుల సొమ్ము నిల్వ రూ.969 కోట్లు మాత్రమే కనిపించాయని.. ఇందులో తెలంగాణ విద్యుత్తు ఆర్థిక సంస్థ రుణానికి సంబంధించి రూ.422 కోట్లు, ట్రాన్స్‌కో బాండ్లకు సంబంధించి రూ.502 కోట్లు ఉన్నాయని వివరించింది. ప్రతికూల నిల్వ వంటి పరిస్థితులు ఎదురవకుండా ఉండడానికి బడ్జెట్‌లో సరైన నిబంధనలను రూపొందించుకోవాలని సూచించింది.

ప్రభుత్వానికి గ్యారెంటీ ఫీజు/కమీషన్ ఏది?.. కార్పొరేషన్లకు గ్యారెంటీలు ఇచ్చినందుకు ప్రభుత్వానికి రావాల్సిన గ్యారెంటీ ఫీజు/కమీషన్ కూడా సరిగా రావడం లేదని కాగ్ పేర్కొంది. ఒక కార్పొరేషన్‌కు గ్యారెంటీ ఇచ్చిన అప్పు మొత్తం సొమ్ముపై 0.5 శాతం లేదా గ్యారెంటీ వ్యవధిపై 2 శాతం చొప్పున ఫీజు/కమీషన్‌ను ఆ కార్పొరేషన్ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. 2023-24లో ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలకు గాను కార్పొరేషన్ల నుంచి రూ.2,960 కోట్ల కమీషన్ రావాల్సి ఉండగా.. వచ్చింది మాత్రం రూ.3 కోట్లేనని కాగ్ వెల్లడించింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తూ రావడం వల్ల 2023-24 నాటికి రాష్ట్ర అప్పు




రూ.6,24,271 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఇందులో ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో తీసుకున్న అప్పుతోపాటు కార్పొరేషన్లు తీసుకున్నవి కూడా ఉన్నాయి. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో 2023 మార్చి నాటికే రూ.3,50,520కోట్ల అప్పు ఉంది. కానీ, 2023-24లో మరో రూ.53,144కోట్ల తీసుకోవడంతో అది రూ.4,03,664కోట్లకు చేరింది. కార్పొరేషన్లు రూ.2,20,607 కోట్ల అప్పులు తీసుకున్నాయి.

7.32-7.75 శాతం వడ్డీతో రుణాలు.. 2023-24లో ప్రభుత్వం 7.32 నుంచి 7.75 శాతం వరకు వార్షిక వడ్డీ రేట్లతో రుణాలు తీసుకుందని కాగ్ వెల్లడించింది. 50 సార్లు రుణాలను సేకరించిందని, మొత్తం రూ.49,618 కోట్ల అప్పు తీసుకుందని వివరించింది. ఈ అప్పును 2030-2051 సంవత్సరాల మధ్య తిరిగి చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఇవి కాకుండా ఎల్ఐసీ, జీఐసీ, నాబార్డు వంటి సంస్థల నుంచి మరో రూ.910 కోట్ల రుణం తీసుకుందని వెల్లడించింది. పాత అప్పులు, వడ్డీల కింద రూ.12,194 కోట్లను తిరిగి చెల్లించిందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు, అడ్వాన్సుల కింద మరో రూ.1,948 కోట్లు రాష్ట్రానికి అందాయని పేర్కొంది. మరోవైపు స్వల్పకాలిక రుణాలైన వేస్ అండ్ మీన్స్‌ను కూడా ప్రభుత్వం సేకరించిందని తెలిపింది. వీటి కింద 2023-24లో రూ.98,097కోట్ల అప్పు తీసుకుందని వివరించింది. అందులో రూ.97,098 కోట్లను చెల్లించిందని, వెయ్యి కోట్లు చెల్లించలేదని పేర్కొంది.

కేంద్ర ప్రభుత్వ కట్టడి.. రాష్ట్ర ప్రభుత్వ అప్పులను కేంద్ర ప్రభుత్వం కట్టడి చేస్తూ వస్తోంది. 2023-24కుముందు మూడేళ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు తీసుకోకుండా నియంత్రించినట్లు కాగ్ నివేదిక ద్వారా తెలుస్తోంది. 2020-21లో రూ.43,464 కోట్లను అప్పుగా తీసుకున్న ప్రభుత్వం.. 2021-22లో రూ.44,122 కోట్లను మాత్రమే తీసుకోగలిగింది. 2022-23లో కూడా మరో రూ.2,801 కోట్లను పెంచి రూ.46,923కోట్లను తీసుకోగలిగింది. 2023-24లో మరో రూ.6,221 కోట్లను పెంచి, రూ.53,144 కోట్లను తీసుకుంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

హైదరాబాద్: (అక్షరంన్యూస్)



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు.ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# ఆస్తుల సృష్టికి.. అప్పుల వినియోగమెంత?

## తెచ్చిన అప్పులను పూర్తిగా ఖర్చు పెట్టని సర్కారు.. మూలధన అంచనా వ్యయంలో తగ్గుదల పరిమితికి మించి అప్పు తెచ్చిన రాష్ట్రం: కాగ్

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెచ్చిన అప్పులను ఆస్తుల సృష్టికి వినియోగించకపోవడం ఏటా చర్చనీయంగా మారుతోంది. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా అప్పు తెచ్చిన మొత్తంతో మూలధన వ్యయం కింద ఆస్తులను సృష్టిస్తుంది. కానీ.. రాష్ట్రంలో 2019 నుంచి ఏనాడూ అప్పుల సొమ్మును ఆస్తుల సృష్టికి పూర్తిస్థాయిలో వినియోగించలేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గుర్తించింది. రాబడులు, వ్యయాల మధ్య అంతరం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుల బాట పట్టడం సాధారణమే..! ఈ అప్పులను ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలి. వీటి వల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వానికి కూడా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కొంత మేర రాబడి సమకూరే అవకాశాలుంటాయి. అందుకే.. అప్పులను తప్పకుండా మౌలిక సదుపాయాల కల్పనకే వినియోగించాలంటూ కేంద్ర ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఆయా రాష్ట్రాలను ఆదేశిస్తుంటాయి. తెలంగాణలో మాత్రం అప్పులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడాన్ని కాగ్ తప్పుబట్టింది. ఇదివరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తాము అప్పులు చేసినా.. పెద్ద మొత్తంలో ఆస్తులను సృష్టించామని చెప్పేది. సాగునీటి ప్రాజెక్టులు, సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ వంటి భవనాలను నిర్మించామని ఆ పార్టీ నేతలు చెప్పేవారు. వాస్తవ వ్యయాలను చూస్తే మాత్రం.. తెచ్చిన అప్పులను పూర్తిస్థాయిలో మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టినట్లు కనిపించడం లేదని కాగ్ ఆక్షేపించింది.ఆశించిన మేర రాని రాబడులురాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిన మేర రాబడులు సమకూరడం లేదని కాగ్ వెల్లడించింది. భారీ మొత్తంలో అంచనాలను రూపొందిస్తున్నప్పటికీ.. సంవత్సరాంతానికి ఆదాయాలు లక్ష్యం మేర రావడం లేదని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు 78% మేర సమకూరాయని వివరించింది. రెవెన్యూ రాబడుల అంచనా రూ.2,16,567 కోట్లుగా ఉంటే.. రూ.1,69,293




కోట్లు(78%) సమకూరాయి. రెవెన్యూ వ్యయం కింద రూ.2,11,685 కోట్లను ఖర్చు చేస్తామని ప్రభుత్వం అంచనా వేయగా.. ఆ సంవత్సరం రూ.1,68,514 కోట్ల(90%)ను మాత్రమే వ్యయం చేయగలిగింది. ఇది కేవలం ఆ ఒక్క సంవత్సరంలోనే కాదు.. అంతకుముందు కూడా అంచనాల కంటే తక్కువగా ప్రభుత్వం వ్యయం చేసిందని కాగ్ వెల్లడించింది. అప్పుల కిస్తీలు, వడ్డీ చెల్లింపులకే ప్రభుత్వం 15.90% మేర నిధులను వెచ్చించిందని కాగ్ తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.49,977 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడడం వల్ల.. దాన్ని పూడ్చుకోవడానికి రూ.40,957 కోట్ల అప్పు తీసుకున్నట్లు గుర్తుచేసింది. ఆగంతుక నిధి నుంచి రూ.కోటి, ప్రభుత్వ ఖాతా నుంచి రూ.8,984 కోట్లను సేకరించిందని వివరించింది. మొత్తం రెవెన్యూ రాబడులు రూ.1,69,293 కోట్లలో 41% నిధులను వేతనాలు, భత్యాలు, వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చుచేయాల్సి వచ్చిందని తెలిపింది. జీతభత్యాలకు రూ.27,981 కోట్లు, వడ్డీ చెల్లింపులకు రూ.24,347 కోట్లు, పెన్షన్లకు రూ.16,835 కోట్లు చెల్లించిందని వివరించింది. వడ్డీ చెల్లింపులు(రూ.24,347 కోట్లు-10.5%), అప్పుల కిస్తీల చెల్లింపులు(రూ.12,519 కోట్లు- 5.4%) మేర.. మొత్తం 15.9% ఉన్నాయని ఆక్షేపించింది.

జీఎస్‌డీపీలో పరిమితికి మించి అప్పులు..2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎస్‌డీపీ) పరిమితికి మించి అప్పు చేసిందని కాగ్ ఆరోపించింది. ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిబంధనల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీలో రాష్ట్ర అప్పుల మొత్తం 33.10 శాతానికి మించకూడదు. కానీ.. ఆ సంవత్సరం అప్పుల మొత్తం జీఎస్‌డీపీలో 34.47శాతాని(రూ.5,17,659 కోట్ల అప్పు)కి చేరాయని కాగ్ తప్పుబట్టింది. జీఎస్‌డీపీలో ఆర్థిక లోటు(ఫిస్కల్ డెఫిసిట్) కూడా 3 శాతానికి మించకూడదు. కానీ.. రూ.49,977 కోట్ల లోటుతో 3.33 శాతానికి చేరడాన్ని కాగ్ ఆక్షేపించింది.స్థానిక సంస్థలకు రూ.13,690 కోట్ల గ్రాంట్లు:.. రాష్ట్రంలోని పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.13,690 కోట్ల గ్రాంట్లను మంజూరు చేసిందని కాగ్ వెల్లడించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, స్వతంత్ర ప్రతిపత్తి సంస్థలు, ఎన్‌జీవోలు, ఇరత సంస్థలన్నింటికీ చెల్లించిన మొత్తం గ్రాంట్ల(రూ.76,773 కోట్లు)లో పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థలకు చెల్లించిందే 18 శాతమని వివరించింది.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం.



నంగారెడ్డి/జహీరాబాద్/మే 14/అక్షరం న్యూస్:- జహీరాబాద్ పట్టణం లోని 132/33 కెవి ఉపకేంద్రం లో మరమ్మత్తుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డివిజనల్ ఇంజనీర్ ఏ.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణ పరిధిలోని కోహీర్, ఝరాసంగం, న్యాల్కల్ మరియు రాయికోడ్ మండలాలలోని వివిధ సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకుని విధిస్తున్న అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మొట్లపల్లిలో పిడుగుపాటుకు పశుగ్రాసం దగ్ధం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 13 అక్షరం న్యూస్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని ముద్దసాని రాజేశం సంబంధించిన పిడుగుపాటుకు వరి గడ్డి కట్టలు దగ్ధం. రైతు ఉన్నటువంటి మూగ జీవుల కొరకు, వరి గడ్డి కట్టలు గా కట్టి ఆ పొలంలో ఒక దగ్గర పేర్చి ఉంచాగా, మంగళవారం సాయంత్రం పిడుగు పడటంతో ఆ రైతుకు సంబంధించిన ఎకరం పొలంలోని సుమారు 100 గడ్డి కట్టలు కాలినట్టు రైతు వాపోయాడు.

## చొప్పదండి ప్రీమియం లీగ్ 4 (సిపిల్) పోటీల్లో 13వ వార్డు ప్లేయర్లకు జెర్సీ ల పంపిణీ

- పంపిణీ చేసిన జిట్టా కుమార్




.చొప్పదండి/ కరీంనగర్, మే 13 (అక్షరం న్యూస్)

చొప్పదండి మున్సిపల్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న చొప్పదండి ప్రీమియం లీగ్ 4 (సిపిల్) 2025 క్రికెట్ టోర్నమెంట్‌కు బీజేపీ వైస్ ప్రెసిడెంట్ జిట్టా కుమార్ ఆధ్వర్యం లో 13 వార్డు ప్లేయర్ల కీ జెర్సీలను స్పాన్సర్‌గా ఇచ్చారు.ప్రాంతీయ క్రీడలను ప్రోత్సహించడం మా సామాజిక బాధ్యతలో భాగం. సిపిల్ వంటి ప్రతిష్టాత్మక స్థానిక టోర్నమెంట్‌కు మద్దతు ఇవ్వడం మా గర్వకారణం. మేము అందిస్తున్న జెర్సీలు క్రీడాకారులకు కేవలం దుస్తులు మాత్రమే కాకుండా, ప్రోత్సాహానికి ప్రతీకగా నిలుస్తాయని నమ్ముతున్నాం.ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు రాజిరెడ్డి, సందీప్, క్రీడాకారులు మైపాల్, శ్రీరామ్, ఇమ్రాన్, సాయి, శ్యామ్, వంశీ, ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఖమ్మం కు మొదటిసారి వచ్చిన...

- సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరంన్యూస్)

ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం సార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , స్వరూప , ధనలక్ష్మి , అనంతలక్ష్మి , పద్మ లు కలిసి సన్మానించారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , పింఛలను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు .

## శివా లక్ష్మీ తాయారమ్మ కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13/ తల్లాడ (అక్షరంన్యూస్)

సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణుగారి మాతృమూర్తి శివా లక్ష్మీ తాయారమ్మ ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి వారి స్వగృహం కు వెళ్లి లక్ష్మీ తాయారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శివ వేణు ని పరామర్శించారు.

# పేదల కష్టాలు గుర్తించిన జననేత 'ఆళ్ల గురుప్రసాద రావు'...










- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం పరితపించిన 'గురు'..
- పార్టీ విస్తరణకు గురుప్రసాద్ చేసిన కృషి మరువలేనిది.
- నేటి తరానికి గురుప్రసాదరావు ఆదర్శం..
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 13/ అక్షరం న్యూస్ - : పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా ఆళ్ల గురుప్రసాద రావు జననేతగా ఖ్యాతిపొందారని, అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిపిఐ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్టు నేత ఆళ్ల గురుప్రసాద రావు సంస్మరణ సభ మంగళవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో లయర్స్ అసోయేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఐ నాయకులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు, న్యాయవాదులు గురుప్రసాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, న్యాయవాదిగా కొత్తగూడెం ప్రాంతంలో గురుప్రసాద్ యెనలేని సేవలందించారని, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు. అనునిత్యం పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం పరితపించేవాడని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను పెంచారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదలకు న్యాయ సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, మిరియాల రంగయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఆడుసుమల్లి సాయిబాబా, కందుల భాస్కర్, కె జమలయ్య, యూసుఫ్, పద్మజ, రత్నకుమారి, ధనలక్ష్మి, ఫహీం ఖాన్, నాగుల్ మీరా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, తూము చౌదరి, దయానంద్, మద్దెల శివకుమార్, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, కుటుంబ సభ్యులు కుమార్తె అరుణ, పి రాధాక్రిష్ణ మూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లక్కినేని సత్యనారాయణ, భాగం మాధవరావు, సీనియర్ న్యాయవాదులు, పట్టాభి, వై బాబురావు, రమేష్ కుమార్ మక్కడ్, ఆర్ విజయకుమార్, మనుబోతుల సత్యనారాయణ, వై వి రామారావు, మునిగడప వెంకటేశ్వర్లు, ఉప్పుశెట్టి సునీల్, కోటా దేవదానం, వెల్లంకి వెంకటేశ్వరావు, కాంతయ్య తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది.






- మతోన్మాదం, ఉగ్రవాదం సమాజ పురోగతికి విఘాతం.
- సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు ఉంటుంది.
- ప్రజాపోరాటాలతోనే పార్టీ విస్తరణ సాధ్యం.
- ప్రతి గ్రామం, వాడలో సీపీఐ వందేళ్ల జెండా ఎగరాలి.
- జిల్లా సమితి సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 13/ అక్షరం న్యూస్ - : జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం కమ్యూనిస్టు భావజాల ప్రకటనలు, ప్రసంగాలు చేయని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు సమాజ పురోభివృద్ధికి విఘాతమని, ఈ రేండూ అంతమైతేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరుమీదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు

# సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల, సత్తుపల్లి పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం






### పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13/ తల్లాడ (అక్షరంన్యూస్ )

సత్తుపల్లి నియోజకవర్గంలో 5 మండలాల సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ అబ్జర్వర్ ఈరోజు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేక సమావేశమై పార్టీ నిర్మాణంలో మీరు గ్రామస్థాయి నుంచి బూత్ లెవెల్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని అన్ని కమిటీలు నిర్వహించే క్యాడర్ ను పెంచాలని పట్టణాల మున్సిపాలిటీ లెవల్లో డివిజన్ల

వారీగా అధ్యక్షులు నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండలాల్లోని గ్రామపంచాయతీ స్థాయిలో అధ్యక్షుడుని నియమించి పార్టీ బలోపేతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు....సత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి మరియు నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామాకం గురించి పలు సూచనలు, సలహాలు

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు.. కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని పార్టీ కష్ట కాలం నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కీ, గెలుపు కోసం కృషి చేసిన పాత సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సమూచిత స్థానం ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో కల్పిస్తాము అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏఎంసీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 5 మండలాల ముఖ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# లక్ష్మీపురం లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరత గతిన పూర్తి చేయాలని...




### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించిన..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే/ 13 (అక్షరంన్యూస్)

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటించారు. డిప్యూటీ సీఎం స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం గ్రామ సమీపంలోని నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో వాగు పై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ పనులను శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో 8 కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన కళ్యాణ మండపం ,పలు అభివృద్ధి పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .లక్ష్మీపురం లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వడ్డే నారాయణ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వర్లు, అడుసు మల్లి గణేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్

ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ. 129, ఏడాదికి రూ. 699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్17నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది.


## చాకుంటలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకి హాజరైన ఎమ్మెల్యే



చొప్పదండి/ కరీంనగర్, మే 13 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో జరుగుతున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంహాజరై స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు కాశీలో పిండ ప్రధానం




ఓదెల/ పెద్దపల్లి మే 12(అక్షరం న్యూస్)

ఓదెల మండల%శీ% లోని కనగర్తి గ్రామంలోని కందులపల్లి గ్రామానికి చెందిన. జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ తన సోదరుడు శ్రీనివాస్ తో కలిసి కీర్తిశేషులు తల్లి వెంకటమ్మ మరియు కీర్తిశేషులు తండ్రి వెంకటయ్య మృతిచెందిన సందర్భంగా మాతృ మరియు పితృమూర్తులకు. కాశి లోని త్రివేణి సంఘంలో కీర్తిశేషులు తండ్రి కందుల వెంకటయ్య కీర్తిశేషులు తల్లి వెంకటమ్మ చితా బస్వాన్ని కలిపి పిండ ప్రదానం చేశారు అదేవిధంగా కీర్తిశేషులు అయిన తండ్రి పేరు మీద మరియు తన తల్లి తరుపు ఏడు తరాలకు మొత్తం 45 మందికి పిండ ప్రధానం చేసి తండ్రి వెంకటయ్య తల్లి మరియు వెంకటమ్మ తరతరాలుగా మృతి చెందిన తల్లి తరపున వారసులను తండ్రి తరుపున వారసులకు ఘనంగా పిండ ప్రధానం చేసి త్రివేణ సంఘంలో కలిపారు ఈ సందర్భంగా కందుల సదాశివ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు మాకు జన్మనిచ్చి ఇంతటి ప్రయోజకులను చేసినందుకు మా తండ్రి తల్లి ఆత్మ కు శాంతి కలిగి మా కుటుంబాన్ని ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ అండదండగా ఉంటూ మాతృ పితృదేవతలు చూపించిన బాటలోనే మేము ప్రయాణిస్తూ ఈ జన్మలో కాదు ఎన్ని జన్మలెత్తిన మాతృ పితృమూర్తుల రుణం తీర్చుకోలేమని తల్లిదండ్రుల కడుపులో పుట్టినందుకు ఎంతో సంతోషిస్తున్నామని వారి ఆత్మకు కు శాంతి కలిగేందుకు ఈ పిండ ప్రధానం చేయడం జరిగిందని స్వర్గలోకంలో ఉండి మమ్ములను ఆశీర్వదించాలని ఆశిస్తున్నామని కందుల సదాశివు మరియు తమ్ముడు శ్రీనివాస్ అన్నారు

## నన్ను భరిస్తున్నందుకు థ్యాంక్స్

### భార్యకు వెరైటీగా బ్రహ్మాజీ వెడ్డింగ్ యానివర్సరీ విషెస్

నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్వతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది.

## రాజీవ్ యువ వికాస ఎంపికకు సిబిల్ స్కోర్ అవగాహన లేని ప్రచారం..

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరంన్యూస్)

యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ ఉపాసన పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. టేకులపల్లి మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం.. ఈనెల 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీకి , 28 నాటికి శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి... రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గ వల్ల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ ప్రభుత్వపరంగా 57 వేల ఉద్యోగాలు ఇచ్చాము, జాబ్ క్యాలెండర్ ని కూడా ప్రకటిస్తాం... అయినా ఉద్యోగ అవకాశాలు రానీ నిరుద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా.. యువత స్వయం శక్తితో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం

సిబిల్ స్కోర్ సామాజిక మాధ్యమాల అవగాహన లేని ప్రచారం...

గత నాలుగేళ్లుగా ఎస్సీ ఇతర కార్పొరేషన్ల లోన్లు తీసుకునే వారికి కాకుండా కొత్తవారికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ ధ్యేయం

ఇల్లందు మహబూబాబాద్ ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వినతుల మేరకు బయ్యారం ప్రాజెక్టు తులారం ప్రాజెక్టుపై సర్వే చేసి... ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చేలా చిత్తశుద్ధితో చర్యలు

మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను పదేళ్లు పాలించిన బారాస... ఉద్యోగాలు కానీ స్వయం ఉపాధి పొందేలా కానీ ఎటువంటి పథకాలు అమలు చేయలేదు అన్నారు.

## ఆప్త మిత్రుడిని కలిసిన డిప్యూటీ సీఎం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 /తల్లాడ అక్షరంన్యూస్

తల్లాడ : సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆప్తమిత్రుడిని తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన కాప అప్పయ్య ను మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వారి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి రాజకీయ అనుభవాల గురించి చర్చించుకున్నారు. అలాగే మండలంలో జరిగే, రానున్న స్థానిక ఎన్నికల కార్యాచరణ గూర్చి మండల నాయకులతో కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా వారి వెంట వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్, వేమి శెట్టి నాగన్న, భాస్కరరావు, గుండ్ల వెంకటేశ్వర్లు, కాప శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదుల ఏరివేత

**ముగ్గురు ఉగ్రవాలను మట్టుపెట్టిన బలగాలు**

శ్రీనగర్,మే13 (అక్షరంన్యూస్)

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ఉగ్రవాదులను మట్టుపెట్టే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించి.. పాకిస్థాన్, పిఒకెలలోని ఉగ్రవా స్థావరాలపై భారత్ దాడి చేసింది. మరోవైపు భద్రతా బలగాలు భారత్‌లో తలదాచుకున్న ఉగ్రవాదలను అంతం చేస్తున్నారు. తాజాగా జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. షోపియాన్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. అవి అలా పెరుగుతు పోషియాన్ వరకూ విస్తరించాయి. ఉగ్రవాదలను హతం చేసేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలుగా కృషి చేసాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఆ ఉగ్రవాదులు లష్కరే తోయిబా గ్రూప్‌నకు చెందినవారిగా తెలుస్తోంది.

## చిత్తూరులో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

**పూజలుచేసి ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు**

చిత్తూరు,మే13(అక్షరంన్యూస్)

నడివీధి గంగమ్మ జాతర వేడుకలు మంగళవారం ఉదయం చిత్తూరు నగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కుటుంబం తొలి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి.. వేడుకలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దంపతులు సీకే బాబు దంపతులతో కలిసి తొలి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతర వేడుకల్లో మొక్కులు తీర్చుకునేందుకు భక్తజనం పోటెత్తారు. జాతర మంగళ, బుధవారం రెండు రోజులపాటు– కొనసాగనుంది. స్థానిక వాసులే కాకుండా సమీప పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక నుంచి వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిత్తూరు నగరంలోని బజారువీధిలో మంగళ, బుధవారాల్లో నిర్వహించే నడివీధి గంగమ్మ జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు– ధర్మకర్తలు సీకే బాబు, హేమంత్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం వేకువ జాము నాలుగు గంటలకు వంశపారంపర్య ధర్మకర్త సీకే బాబు దంపతులు అమ్మవారికి తొలిపూజ చేసి, అంబలి నైవేద్యం సమర్పించారు. రాత్రి మహా కుంభనైవేద్యం సమర్పించి, బుధవారం సాయంత్రం అమ్మవారిని జలప్రవేశం చేస్తారు. పోలీసులు, నగరపాలక, వైద్య సిబ్బంది సహకారంతో భద్రత, పారిశుధ్య, వైద్యసాయంపై ఏర్పాట్లు– చేశారు. జాతరకు వచ్చే భక్తులకు పలుచోట్ల దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు– చేశారు. చిత్తూరు జైన్ సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల మంది భక్తులకు మజ్జిగ, తాగునీరు, పళ్లరసాలు వితరణకు ఏర్పాట్లు– చేశారు.

# జోగుపర్తి కుటుంబానికి మాజీ ఎంపీ నామ, సండ్ర పరామర్శ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 (అక్షరంన్యూస్)

పాలేరు నియోజకవర్గం, తిరుమలయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు సోదరుడు ప్రసాద్ సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లు మంగళవారం గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి ప్రసాద్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ప్రసాద్ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట తాళ్లూరి జీవన్ కుమార్, తిరుమలయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, కొండబాల వెంకన్న, బెల్లం వేణుగోపాల్, మల్లిడు వెంకన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మాజీ సర్పంచ్ మంచా నాయక్, మైనార్టీ నాయకుడు ఎస్ కే చందు, మనుకొండ రాజా, వాలూరి దామోదర్, గుడిపూడి



రాజా, వాలూరి మోహన్ రావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, కొండబాల కరుణాకర్, పాల్వంచ రాజేష్, సుతాగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ కాపా అప్పయ్య ని నాయకులను పరామర్శించిన..





- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 13 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి

చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా. అప్పయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య విషయాలను గురించి అడిగి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలుసుకున్నారు. అనంతరం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు భట్టి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , వేమిశెట్టి నాగన్న,కేతేపల్లి భాస్కర్ రావు , గుండ్ల వెంకటేశ్వర్లు, కాపా శ్రీనివాసరావు గొల్లగం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముక్తిమార్గం ..చార్‌ధామ్ యాత్ర

నైనిటాల్,మే13((అక్షరంన్యూస్)

మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాదిమంది హిందువులు ఈ యాత్రలో పాల్గొందామనుకునే సమయంలో పహల్గామ్ దాడి జరిగింది. అయితే కాల్పుల విరమణ జరగడంతో ఇప్పుడు చార్‌ధామ్ యాత్రకు నమ్మకం ఏర్పాడింది. ప్రభుత్వం కూడా గతం కన్నా మిన్నగా భద్రతా ఏర్పాట్లను చేసింది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకుతుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యడని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది. చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్త్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తొడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నింపు దొరుకుతుందని నమ్మకం. చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటుంది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది. హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు. అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు. అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

# బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య



ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడు కుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట. కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చు కున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు-పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-ందని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం

**భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు**




హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.

## చిత్రోదయం

# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష





కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.

## క్రీడోదయం

# విరాట్‌కు దేశం ఘనంగా వీడ్కోలు పలుకుతోంది

ఆటాడేవాళ్లుంటారు.. వేటాడేవాళ్లుంటారు. ఆటలో వేటాడే యోధులు అరుదుగా ఉంటారు. ఆటను ఆటాడుకున్న అలాంటి వాడొకడున్నాడు.. ఆ ఆట పేరు క్రికెట్ అయితే.. ఆ వేట పేరు విరాట్ కోహ్లీ.. ఇంత బిల్డప్ అవసరమా.. ? అతను ఆల్‌టైమ్ గ్రేటా అని అడిగేవాళ్లు చాలామంది ఉండొచ్చు. దానిపై చాలా చర్చ జరగొచ్చు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ కోహ్లీ గుడ్‌బై.. మోడ్రన్ టెస్ట్ క్రికెట్‌ను రీ డిఫైన్ చేసిన ప్లేయర్లలో ఒకడైన విరాట్ అలా సింపుల్‌గా సైలంట్‌గా వెళ్లిపోతాడని ఏ క్రికెట్ అభిమాని కూడా ఊహించలేదు. అచ్చమైన ఆటకు అసలైన ప్లేయర్ వీడ్కోలు చెప్పడం ఎవరికి నచ్చుతుంది%ఔా%?ఓ ఆటగాడు వెళ్లిపోతే ఈ స్థాయిలో పొగడ్తలు అవసరమా.. క్రికెట్‌లో ఇంతకంటే వస్తాదుల్లేరా అని చాలామందికి కంప్లెయింట్ ఉండొచ్చు. డాన్ బ్రాడ్‌మన్ కన్నా పెద్దోడా.. గ్యారీ సోబర్స్ కన్నా గొప్పోడా.. బ్రియాన్ లారా కన్నా బ్రిలియంటా.. లేక ప్రపంచ చరిత్రలోనే ఎవరికీ లేని రికార్డును సృష్టించిన క్రికెట్ దేవుడు.. సచిన్ కన్నా గొప్పోడా.. అనొచ్చు. వాళ్లందరితో పోలిక కాదు. ఆ మాటకొస్తే.. కేవలం టెస్ట్ క్రికెట్ మాత్రమే తీసుకుంటే అతనితో సమఉజ్జీలుగా నిలిచే స్మిత్, రూట్ వంటి వాళ్లు కూడా ఉన్నారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న క్రికెట్‌లో వేల మంది అంతర్జాతీయ క్రికటెర్లు వచ్చారు. అందులో గ్రేటెస్ట్‌లు చాలా మందున్నారు. మరెందుకు విరాట్ గురించి అంటే చెప్పుకోవడానికి చాలా ఉంది.ఇండియాలో క్రికెట్ అనేది ఎమోషన్.. కోట్లామందిని కలిపే భావోద్వేగం.. కోట్లమందికి ఆరాధ్యుడైన సచిన్‌లో అలాంటి ఎమోషన్ లేదు. ఇంకా చెప్పాలంటే.. నేటి ఆధునిక భారతీయ క్రికెట్‌కు అతను ముఖచిత్రం. 82 అంతర్జాతీయ సెంచరీలో%ఔా% 27 వేల పరుగులో.. కాదు విరాట్ అంటే%ఔా%! లేదా ఇప్పుడు టెస్టుల నుంచి రిటైరయ్యాడు కాబట్టి.. 30 సెంచరీలు.. 31 ఆఫ్ సెంటరీలు.. 9230 పరుగులు , ఇండియాలో టాప్ -4 టెస్ట్ టాపర్ ఇలాంటివి కూడా కాదు. విరాట్ అంటే అతని ఆటిట్యూడ్..! అడ్డకొట్టుడు.. దంచికొట్టుళ్లే రివాజైన పొట్టి క్రికెట్ జమానాలో అసలైన క్రికెట్ అంటే ఏంటో చూపించడం మామూలు విషయం కాదు కదా.. తన కళాత్మకమైన ఆటతో టెస్ట్ క్రికెట్‌కు కళ తెచ్చినవాడు. అందరికీ ఉన్నట్లే.. విరాట్‌కు క్రికెట్‌లో ఓ బలహీనత ఉంది. అది మినహా అతను పర్‌ఫెక్ట్ టెక్నిక్ ప్లేయర్. లెజండరీ సునీల్ గవాస్కర్, సచిన్, ద్రవిడ్, లక్ష్మణ్ లాంటి గొప్ప టెస్ట్ ప్లేయర్లతో సమానంగా ఈ నాటి క్రికెటర్లు రాణించాలంటే అది విరాట్ అయితేనే సాధ్యం. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ ది టైమ్ %+.ూ.ూా.ు% అంటాం. ముఖ్యంగా క్రీడల్లో ఉపయోగించే ఈ మాటను అత్యంత ప్రతిభ చూపిన వాళ్లకే ఉపయోగిస్తాం. ఒక ఆటగాడిగా అతనికున్న రికార్డులే అతనేంటో చెబుతాయి. వర్ధమాన క్రికెట్‌లో దాదాపు అసాధ్యం అనుకునే సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల ఫీట్‌ను బ్రేక్ చేయగలిగినవాడు విరాట్ అని అంతా విశ్వసించారు. ఈవెన్ సచిన్ కూడా అది విరాట్ కు మాత్రమే సాధ్యం అని చెప్పాడు. ఏమైనా విరాట్ నిష్క్రమణతో ఆ రికార్డ్ పదిలంగా ఉండే అవకాశాలున్నాయి. తక్కవ టెస్టులు , వన్డేలు జరుగుతున్న తరుణంలో 82 సెంచరీలు చేయడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ఒక్కో ఆటగాడికి ఒక్కో తరహా ఇమేజ్ ఉంటుంది. టెస్ట్, వన్డే ప్లేయర్లు అని... అయితే టెస్టు, వన్డే, టీ-20 , %ఖూా% ఇలా అన్నింటిలో అంతే ఇంపాక్ట్ ఇచ్చింది వన్ అండ్ ఓన్లీ కోహ్లీ. ఈ మూడు ఫార్మాట్లలో %×జజ చీశీ%.1 గా నిలిచింది %శీఅవ ఖఅస ూఅశ్రీఎ% కోహ్లీనే. ఆ తర్వాత ఈ ఫీట్ ఉంది.... మన బౌలర్ బుమ్రాకు.. !ఇండియన్ క్రికెట్ రూపరేఖలను మార్చిన కెప్టెన్‌గా సౌరభ్ గంగూలీని చెబుతారు. దానిని కొనసాగించనవాడు... ధోనీ... ఇక కోహ్లీ అయితే ఆట యాటిట్యూడ్‌నే మార్చేశాడు. అది అనేక సందర్భాల్లో కనిపించింది. అతని రికార్డుల్లో చూపిస్తోంది. 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. తాను ఆటగాడిగా ఓడిపోయింది.. 31టెస్టుల్లో మాత్రమే . ఇందులో మిగతా ఆటగాళ్ల పాత్ర ఉన్నా.. ప్రధాన ఆటగాడిగా కోహ్లీ ఎన్నో టెస్టులు గెలిపించాడు. ఇక కెప్టెన్‌గా 68 టెస్టులకు నాయకత్వం వహించిన విరాట్ ఓడిపోయింది 17 టెస్టులు మాత్రమే. ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ రేట్. 2021 లో ఇంగ్లండ్‌లో అప్పటికే రెండు టెస్టులను కోల్పోయిన భారత్ తిరిగి పుంజుకుని సిరీస్‌ను కూడా కొట్టగలిగిందంటే.. అది కోహ్లీకున్న కసే. విరాట్ అప్పటి టీమ్‌ను ఎలా మోటివేట్ చేశాడో... స్టంప్ మైక్‌లో రికార్డ్ అయిందివిరాట్ అంటేనే ధైర్యం .. అందుకే తన మొదటి టెస్టులోనే అప్పటికే అత్యంత సీనియర్ , ధోనికి క్లోజ్ కూడా అయినటువంటి అశ్విన్‌ను కాదని కరణ్ శర్మను పిక్ చేశాడు. తనను పక్కన పెడుతున్నాడని గ్రహించి బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఉన్న గంగూలీతోనే గొడవకు దిగాడు. అంతెందుకు తనను వన్డే క్రికెట్ కెప్టెన్‌గా తప్పిస్తున్నారని ముందే తెలిసిపోయింది అతనికి.. కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో టెస్ట్ కెప్టెన్సీ కూడా నాకు అక్కర్లేదు పొమ్మన్నాడు. కొంత కాలం కెప్టెన్ గా చేసి ఉంటే.. ఇండియా తరపునే కాదు.. ప్రపంచంలోనే అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్ అయ్యుండే వాడు. 10వేల క్లబ్ అన్నది ఏ ఆటగాడికైనా ఓ డ్రీమ్. దానికి దగ్గరలో ఉండి కూడా టెస్ట్ క్రికెట్‌ను వదిలేశాడు. అంతెందుకు ఇప్పుడు విరాట్ రిటైర్మెంట్‌ను బీసీసీఐ ఒప్పుకోకపోయినా.. అతను మాట వినలేదు. విరాట్ కోరుకుంటే.. టెస్ట్ క్రికెట్‌కు తాను ఇచ్చిన దానికి బీసీసీఐ ఓ ఘనమైన వీడ్కోలు ఇచ్చేది. కానీ తాను మాత్రం సైలంట్‌గా సైడైపోయాడు..ఏ ఆటగాడిపైనా ఫాల్ అన్నది తప్పదు. విరాట్ దానికి అతీతుడు కాదు.. అన్నీ గొప్పలేనా.. తప్పులు లేవా అంటే ఉన్నాయి. ఇంతటి గ్రేట్ బ్యాట్స్‌మన్ అయినా అవుట్ సైడ్ ఆఫ్ వెళ్లే బాల్‌ను కెలికి అవుటవ్వడం విరాట్ బలహీనత. ఎక్కువ సార్లు కాట్ బిహైండ్, పస్ట్ స్లిప్‌లోనే దొరికిపోతాడు. ఆ బలహీనతతో ఓ ఆస్ట్రేలియా సిరిస్, ఇంగ్లండ్ సిరిస్ లో సరిగ్గా ఆడలేకపోయాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609